తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు  నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి  కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
శనివారం
20 సెప్టెంబర్ 2025
పేజీలు : 08




## ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- **జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ ప్రతినిధి,సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** జీవనశైలిలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉద్యోగులు ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపడుతూ సంపూర్ణ ఆరోగ్యం కోసం ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శుక్రవారం ఏరీక్షన్ టిపిఏ హైదరాబాదు వారి ఆధ్వర్యంలో ఇంటిగ్రో హాస్పిటల్ హైదరాబాదు, ప్రమోద హాస్పిటల్, హన్మకొండ సౌజన్యంతో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సెర్ఫ్ వరంగల్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అందరికి మరియు వారి కుటుంబ సభ్యులకు ఏర్పాటుచేసిన ఉచిత ఆరోగ్య శిబిరానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా హాజరై క్యాంప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిబ్బంది అందరు ఈ క్యాంపును సద్వినియోగ పరుచుకొని ఆరోగ్య నియమాలను పాటిస్తూ కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని కూడా జాగ్రత్త గా చూసుకోవాలని, ఆరోగ్యవంతమైన జీవితాని గడపాలని అప్పుడే సిబ్బంది అందరు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసి క్రమంలో సిబ్బంది ముఖ్యపాత్ర వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్డియాలజీ, యురాలజి, వస్కులర్ సర్జరీ జనరల్ మెడిసిన్, ఈసిజి, ఆర్బిఎస్, బిపి, 2డి ఇకో వంటి పరిక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రామిరెడ్డి, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, వివిధ హాస్పటల్ కు చెందిన డాక్టర్లు సందీప్, లిల్లీ, విష్ణు వర్ధన్ పవన్ సెర్ఫ్ సిబ్బంది, డిపీఎంలు, ఏపీ ఎంలు, సిసి లు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

- **భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఇసుక అక్రమ రవాణా అరికట్టడానికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే లతో కలిసి పోలీసు, రెవెన్యూ, టీజీఎండీసీ, గృహ నిర్మాణ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందని అన్నారు. కొందరు అక్రమార్కులు ఇందిరమ్మ ఇళ్ల పేరుతో తప్పుడు పత్రాల ద్వారా ఇసుక అక్రమ రవాణా చేపట్టి అధిక ధరలకు విక్రయిస్తున్నారని తెలిపారు. అక్కడక్కడ పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసులు నమోదు చేయడం జరుగుతుందని, అయినప్పటికీ ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వ కట్టడాలకు ఇసుక ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని ప్రభుత్వ రంగ సంస్థల కోసం ఇసుక రవాణా కు టీ.ఎస్.ఎం.ఐ.డి.సి ద్వారా అనుమతులు తీసుకోవాలని తెలిపారు. ఇసుకతో పాటు మట్టికి కూడా అనుమతులు ఇవ్వాలని నియోజకవర్గంలో పరిశ్రమల నిర్మాణానికి సైతం ఇసుక ఉచితంగా అందించాలని తెలిపారు. పంచాయతీ సెక్రటరీలు, ఇందిరమ్మ ఇళ్లకు అనుమతులు ఇవ్వాలని సూచించారు. శాయంపేట మండలం నుండి స్థానిక పంచాయతీ కార్యదర్శి నుండి అనుమతితో ఉచితంగా పొందాలన్నారు. రాజకీయ పలుకుబడులు, ఒత్తిడులు ఎన్ని ఉన్న ఖచ్చితంగా అక్రమ రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. తహసీల్దార్లు అక్రమ ఇసుక డంపులను సీజ్ చేసి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి వేలం వేయాలని తెలిపారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ఇసుక నిల్వలు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రభుత్వం కేటాయించిన ధర ప్రకారం మాత్రమే అందించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రత్యేకంగా పంచాయతీ సెక్రటరీలకు రశీదు పుస్తకాలు ఈ నెల 25 వరకు పంపిణీ చేయాలని మండలాల్లో పోలీస్, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా విలేకరుల సమావేశం నిర్వహించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో టామ్ టామ్ మిగతా 11లో..

## అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

- **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**




**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని మందమర్రి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని తహసిల్దార్ సతీష్ కుమార్ తో కలిసి సందర్శించి రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వివిధ సేవల కొరకు కార్యాలయానికి వచ్చే ప్రజల పట్ల గౌరవంగా వ్యవహరించాలని, విధులు బాధ్యతగా నిర్వర్తించాలని తెలిపారు. జాతీయ రహదారి విస్తరణ ప్రక్రియలో భాగంగా పనులను నిబంధనల ప్రకారం నిర్వహించాలని సూచించారు. వివిధ ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి వంటశాల, మధ్యాహ్న భోజన నాణ్యత, తరగతి గదులు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విధులలో సమయపాలన పాటించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంతో పాటు వెంకటాపూర్ గ్రామంలో సబ్ స్టేషన్ ఏర్పాటు కొరకు స్థల పరిశీలన చేశారు. వెంకటాపూర్ గ్రామంలో నర్సరీని సందర్శించి మొక్కల సంరక్షణ పై నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

**ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది**

అన్ని ఉద్యోగాలలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా టి. ఎల్. ఎం. మేళాకు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య, ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. క్రమం తప్పకుండా విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యేలా కృషి చేయాలని తెలిపారు. చదివితే కలిగే ప్రయోజనాలు ఆలస్యంగా తెలుస్తాయని, ఉపాధ్యాయులు లర్నింగ్, టీచింగ్ పద్ధతులను విద్యార్థులకు అర్థమయ్యేలా పాటించాలని తెలిపారు. పిల్లలు ఆటలు, పాటల ద్వారా అధికంగా నేర్చుకుంటారని, పిల్లలలో చదువుపై ఆసక్తి కలిగేలా కథలు, ఇతర అంశాల రూపంలో ఆకర్షించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా ఉపాధ్యాయులు దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం సైన్స్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆవిష్కరణలను పరిశీలించారు.

## ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన క్రైస్తవ మైనారిటీలు సద్వినియోగం చేసుకోవాలి

- **రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కమిషన్ చైర్మన్ దీపక్ జాన్**



**నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్19 (జనం సాక్షి) :** ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ పథకాలను అర్హులైన క్రైస్తవ మైనారిటీలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ చైర్మన్ దీపక్ జాన్ తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో క్రైస్తవ మైనారిటీల సమస్యలపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సమక్షంలో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని క్రైస్తవులు అభివృద్ధి సాధించాలని అన్నారు. జిల్లాలోని ఆయా నియోజక వర్గాలలో చర్చి నిర్మాణాల కోసం స్థలాల కేటాయింపు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం, క్రైస్తవుల కుల,వివాహ ధ్రువీకరణ పత్రాల మంజూరు, సమాధుల కోసం స్థలాల కేటాయింపు తదితర అంశాల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.క్రైస్తవ మైనారిటీల సమస్యల పరిష్కారానికి తగిన సిఫారసులు ప్రభుత్వానికి పంపుతామని హామీ ఇచ్చారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,క్రైస్తవ మైనార్టీల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు.అర్హులైన క్రైస్తవులకు ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందేలా సంబంధిత శాఖాధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. చర్చి,కమ్యూనిటీ హాల్ నిర్మాణ అనుమతుల విషయంలో అవసరమైన చర్యలు చేపడతామని కలెక్టర్ స్పష్టం చేశారు.అంతకు ముందు క్రైస్తవ సంఘాల ప్రతినిధులు,పాస్టర్లు తమ సమస్యలను కమిషన్ చైర్మన్ కు వివరించారు.అనంతరం కలెక్టర్,చైర్మన్ ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్,ఆర్డీఓ రత్నకల్యాణి,జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్,అసోసియేట్ పాస్టర్లు,జిల్లా స్థాయి క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

### మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



**మల్హర్, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మాలహర్ రావు మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో పంతకాని వెంకటి దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి మరియు ఇటీవల రుద్రవేణి రాజయ్య మరణించగ వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్. ఈ కార్యక్రమంలో మలహర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి,మాజీ జడ్పీటీసీ గోనె శ్రీనివాస్ రావు,ఎడ్లపల్లి గ్రామకమిటీ అధ్యక్షుడు వెంకట్ రాజు, మండల సోషల్ మీడియా ఇంచార్జి అక్కినవేని సుమన్, మాజీ ఉప సర్పంచ్ లు రాజేశ్వర్ రావు,ఇండ్ల మహేందర్, మాజీ వార్డు సభ్యులు అక్కినవేని శ్రీనివాస్, గుర్రం మల్లేష్,నాయకులు తోకల సమ్మయ్య, మంథని బుచ్చయ్య,చేనవేని తిరుపతి, పంథాకని సురేష్, తోట రాజయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన తాసిల్దార్‌కి సన్మానం చేసిన నాయకులు



**సారంగాపూర్,సెప్టెంబర్19(జనంసాక్షి):** సారంపూర్ మండలానికి బదిలీపై వచ్చిన తాసిల్దార్ సంధ్యారాణి మేడంకు టిఆర్ఎస్ నాయకులు శుక్రవారం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అట్ల మైపాల్ రెడ్డి, మాజీ జిల్లా రైబాస రాం రెడ్డి, కన్వీనర్ మాధవరావు, మాజీ అడెల్లి టెంపుల్ చైర్మన్ ఐటి చందు, ఆలూరు ఫ్యాక్స్ చైర్మన్ మాణిక్ రెడ్డి, నారాయణ,సాయికృష్ణ, పతని భుమేష్, లక్ష్మి నారాయణ, భుమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక స్వాలంబనకై విశ్వబ్రాహ్మణ చైతన్య యాత్ర

**నెరడిగొండ సెప్టెంబర్19(జనంసాక్షి):** విశ్వకర్మల సంస్కృతిక సామాజిక సాధికారతకు రాజకీయ చైతన్య గిరి చైతన్య ఆర్థిక స్వలంబనకై అదిలాబాదు నుండి అసెంబ్లీ వరకు విశ్వనాధుల పుష్పగిరి,రాచకొండ రాజశేఖర్ ఆధ్వర్యంలో పాదయాత్ర ప్రారంభించారు. శుక్రవారం రోజున నెరడిగొండ మండలానికి చేరుకున్న విశ్వబ్రాహ్మణ చైతన్య యాత్ర సంఘం వారికి ఘన స్వాగతం పలికినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల సెప్టెంబర్ 17న ఆదిలాబాద్ జిల్లా కేంద్రం శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం నుండి అసెంబ్లీ వరకు విశ్వకర్మల ఆర్థిక స్వాలంబనకై పాదయాత్ర నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు తుమ్మాజి బ్రహ్మయ్య శ్రీరామోజి వెంకటరమణ గట్టు నారాయణ ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు బోథ్ మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్ ప్రవీణ్ రాజేశ్వర్ రమణ జనార్ధన్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




# బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్

**తొర్రూరు సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బీజేపీ చేపట్టిన సేవా పక్షోత్సవాల లో భాగంగా ఈరోజు తొర్రూరు పట్టణంలో బీజేపీ అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ ఆద్వర్యంలో స్థానిక బస్టాండ్ లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ గారి జన్మదినం సందర్భంగా బీజేపీ సేవా పక్షం పేరు మీద పక్షం రోజుల పాటు అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని,దీనిలో భాగంగానే రక్త దానం శిబిరాన్ని విజయవంతంగా పూర్తి చేసి ఈరోజు స్వచ్ఛ భారత్ చేపట్టడం జరిగింది అని తెలిపారు. నరేంద్ర మోడీ గారు మొదటి సారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే స్వచ్ఛ భారత్ పథకాన్ని ప్రారంభించారని, ఇప్పటి వరకు ఈ పథకం ద్వారా దేశ వ్యాప్తంగా 12 కోట్ల మరుగుదొడ్లు నిర్మించి మహిళల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టడం తో పాటు స్వచ్ఛ భారత్ క్రింద చేపట్టిన పారిశుద్య చర్యల కారణంగా దేశంలో అంటురోగాలు, విషజ్వరాలు వంటి అనేక సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ప్రజలకు రక్షణ కవచం లా ఉపయోగపడుతుంది అని తెలిపారు. మోడీ పిలుపుమేరకు ప్రజలు స్వచ్చం దంగా ఈ స్వచ్ఛ భారత్ లో పాల్గొంటూ తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ వివిధ అంటువ్యాధులు, మలేరియా, టైఫాయిడ్, వంటి డయేరి యా రోగాలు రాకుండా



జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుంది అని, దీనికి స్వచ్ఛ భారత్ నాంది అని తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు కొలుపుల శంకర్,అలిసేరి రవిబాబు,గడల శేఖర్,ఆర్ .రాజ్ కు మార్,మండల ప్రధాన కార్యదర్శి నడిగడ్డ సందీప్,గంధం రాజు,జలగం రవి,నూకల నవీన్,తూర్పాటి సాయి ముకేష్, సిహెచ్.విజయ్ కుమార్,తాటి జగదీష్,ధరావత్ తేజస్,కొంపెల్లి హరీష్, తూర్పాటి మోహీత్,సర్వి వెంకటేష్, పాల్గొన్నారు.

# గూడూరులో కోతుల బెడద లేకుండా చేస్తా

- కోతులను పట్టేందుకు గ్రామ ప్రజలందరూ సహకరించాలి
- ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, కోతుల కోసం ఎంత ఖర్చయిన బరిస్తా
- కాంగ్రెస్ పార్టీ మానుకోట జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్

**గూడూరు,సెప్టెంబర్19(జనంసాక్షి):** కోతులను పట్టేందుకు గూడూరు గ్రామ ప్రజలందరూ సహకరించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ అన్నారు. శుక్రవారం గూడూరు మండల కేంద్రంలో గూడూరు,చెంద్రుగూడెం, గొల్లగూడెం,గ్రామాలలో కోతుల బెడద మళ్ళీ మొదలైందని,గ్రామ ప్రజలందరూ భయ బ్రాంతులకు గురవుతున్నారని విషయం తెలుసుకున్న వాంకు డోత్ కొమ్మాలు నాయక్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు 4విడుతలుగా కోతులను పట్టించానని,నా స్వంత ఖర్చులతో కోతులను పట్టే వారిని తీసుకొచ్చి వారిని అన్ని విధాలుగా చూసుకుంటూ వారికీ ఎ ఆపద వచ్చిన నేనున్నానని భరోసా కల్పించి,ఉదయం నుండి రాత్రి వరకు కోతులను పట్టిస్తూ, గృహిణులకు,గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ,ప్రజలకు ఇబ్బందులు కలగకుండా,కోతులను లేకుండా చేయడమే నా లక్ష్యమని అన్నారు. వీధులల్లోకి,ఇండ్లలోకి కోతులను రాకుండా కోతులను పట్టేవారు ఎంతో



కష్టపడి కోతులను బొండ్లలో పట్టి వాటిని ఏటూరునాగారం, భద్రాచలం, ఇల్లందు,పారెస్ట్ లో వదిలేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం గూడూరు 300కోతులను పట్టి బొండ్లలో పెట్టమని,కోతులను పట్టేందుకు ఎంత ఖర్చయినా వెనుకాడేదే లేదని అన్నారు. గ్రామంలో కావాలని కొంత మంది కోతులను తీసుకొచ్చి గ్రామంలో వదిలి పెట్టేస్తున్నారని,దానికి నిదర్శనం సీసీ కెమెరా పూటేజిలాని,ఆలా చేసేవారిని వదిలిపెట్టమని,అలాంటి వారికీ గ్రామ ప్రజలే బుద్ధి చెప్పాలని అన్నారు. ఈకార్యక్రమంలో బీరం శ్రీపాల్ రెడ్డి,చంటి స్వామి, ఎండీ రసూల్,ఎడ్ల అశోక్ రెడ్డి,ఓర్సు రాజేందర్,ఎలమండల శ్రీనివాస్,పాపాని శ్రీనివాస్,తగ్గేళ్లపల్లి సునీల్, నాగేల్లి వీరాస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# రావణ వధ అడ్డుకుంటాం

**- ఉమ్మడి దళిత సంఘాల ఐక్య వేదిక**

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 19, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలో దసరా సందర్బంగా రావణ వధను అడ్డుకుంటామని ఉమ్మడి దళిత సంఘాల ఐక్య వేదిక నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం బెల్లంపల్లి పట్టణంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్లో ఉమ్మడి దళిత సంఘాల ఐక్యవేదిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రావణసుర వధను అడ్డుకోవాలని సభ్యులందరు, అన్ని దళిత కుల సంఘాల సభ్యులు ఏకభిప్రాయానికి రావడతో వారి అభిప్రాయం మేరకు రావణాసురుని విగ్రహం కాల్చడానికి వ్యతిరేకమని తీర్మానించారు. పట్టణంలోని వ్యాపారులు ఎవరు రావణాసురుని విగ్రహం కాల్చడానికి ప్రత్యక్షంగా కాని, పరోక్షంగా కాని సహాయం చేయకూడదని అన్నారు. దళితుల మనోభావాలు దెబ్బతీసేలా చేయకూడదని కోరారు. బొమ్మలు కాల్చి ఆనందం పొందే విష సంస్కృతిని విడనాడాలని, కుల మతాల మధ్య చిచ్చు పెట్టి ఆనందం పొంది, రాజకీయ పబ్బం గడుపుకునే బీజేపీ, ఆర్ఎస్ఎస్, బలపరిచిన హిందు ఉత్సవ కమిటీకి మద్దతు ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. కాదు కూడదు అని రావణాసురుని దహనానికి ముందుకు వెళితే జరగబోయే పరిణామాలకు పూర్తి బాధ్యత హిందూ ఉత్సవ కమిటీదే అని హెచ్చరించారు. అధికారులు రావణాసుర వధకు ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దని కోరారు. ఈకార్యక్రమంలో



దళిత సంఘాల అధ్యక్షులు కుంభాల రాజేష్, చిలుక రాజనర్సు, ప్రధాన కార్యదర్శులు గోమాస రాజం, రత్నం ఐలయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం గోపాల్, ఉపాధ్యక్షులు బత్తుల రాజలింగు, కుష్ణపెల్లి రాజలింగు, గోగర్ల శేఖర్, పొట్ట శేఖర్, కామెర దుర్గయ్య, ఎల్తురి శంకర్, మిట్టపల్లి మల్లన్న, కార్యదర్శులు గద్దల కుమార్, గంగారపు రమేష్, జంజర్ల రవి రాజ్, పైడిమల్ల చంద్ర శేఖర్, బట్టల రమేష్, ఎలుక ఆకాష్, గౌరవ సభ్యులు కొమ్ము అనసూర్య, పాముల రాజలింగు, దుగ్యాల బాపు, నంది కొమురయ్య, దుంద్ర రవి పాల్గొన్నారు.

# ఉద్యోగ అవకాశాలు మన వద్దకే వస్తున్నాయి

- ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి
- 250 మందికి ఉద్యోగ అవకాశాలు
- ఆర్ట్స్ కళాశాలలో మెగా జాబ్ మేళా



**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం కళాశాల ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేలను నిర్వహించారు. ఈ జాబ్ మేళలో 16 విభాగాల నుండి వివిధ కంపెనీలలో డిగ్రీ, బీటెక్, ఫార్మసీ విద్యార్హతలు కలిగిన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఉద్యోగమేళ ప్రారంభ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్సిపల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్ట్స్ కళాశాల 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన కళాశాల అని పివి నరసింహారావు ఈ కళాశాల విద్యార్థి అని ఆమె అన్నారు. పోటీ ప్రపంచంలో ఉద్యోగ అవకాశాలు మన వద్దకే వస్తున్నాయని కళాశాలలో ప్రతి నెలజాబ్ మేళా ను నిర్వహిస్తున్నట్లు ఇప్పటివరకు చాలామంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు దొరికినాయని, ఇకముందు కూడా వివిధ కంపెనీలతో ఎం ఓ యు కుదుర్చుకొని కళాశాలలో చదువుకునే విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించే దిశగా తగు చర్యలు చేపడతామని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో నిర్మాణ్ సమస్త సీఈవో సందీప్ మాట్లాడుతూ 16 కంపెనీల నుండి ప్రతినిధులు ఇక్కడికి వచ్చారని వారికి అవసరమైన మేరకు విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆయన తెలిపారు. కళాశాల ఉద్యోగ కల్పన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ జితేందర్ మాట్లాడుతూ ఈ మెగా ఉద్యోగ మేళ లో కళాశాలలోని విద్యార్థులకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని మూడు రోజులపాటు విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇచ్చామని దీని ద్వారా ఇంటర్వ్యూ చేసే విధానాన్ని నేర్పించామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కంపెనీలతో ఎం ఓ యు కుదుర్చుకొని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహ్మాన్, డాక్టర్. వరలక్ష్మి, డాక్టర్. పి. సరిత, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ ఏ సరిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ను తక్షణమే సస్పెండ్ చేయాలి

- సీసీ ఫుటేజీల ద్వారా దోషులను గుర్తించాలి
- జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డిఎస్ఎఫ్ఐ నేతల ఫిర్యాదు



**మహబూబాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని బ్రాహ్మణ పల్లి కేజీబీవీ లో గత రెండు రోజుల క్రితం ఐదు క్వింటాల బియ్యాన్ని సంబంధిత స్పెషల్ ఆఫీసర్ అమ్ముకున్నారు ఈ విషయం పై దర్యాప్తు కోసం విజిలెన్స్, రెవిన్యూ, విద్యాశాఖ అధికారులు విచారణ చేసినప్పటికీ ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. శుక్రవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డిఎస్ఎఫ్ఐ నేతలు బియ్యం అమ్ముకున్న కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పై సమగ్ర విచారణ జరిపి తక్షణమే సస్పెండ్ చేయాలనీ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర కోశాధికారి గుగులోతు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డ్రాప్ అవుట్ అనాధ పిల్లలకు చదువు చెప్పాలనే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా కస్తూర్బా గాంధీ విద్యాలయంలోని విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని బియ్యం సరఫరా చేస్తుంది, విద్యార్థులకు పెట్టాల్సిన సరుకులను అక్రమంగా అమ్ముకోవడం అంటే విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడినట్లేనని వారు ఇద్దేవా చేశారు. ఒకపక్క రాష్ట్రంలో పౌష్టికాహార లోపంతో ఫుడ్ పాయిజన్ ఘటనలతో విద్యార్థులు చనిపోతుంటే ఇటుపక్క అన్నీఉన్న అల్లుడి నోట్లో శని అన్నట్టుగా బియ్యం అమ్ముకోవడం ఏంటి? అని వారు ప్రశ్నించారు, ప్రభుత్వాలు లక్షలు లక్షలు జీతం ఇస్తుంటే సరిపోవడం లేదా? అంటూ కమీషన్ ల కోసం బియ్యం అమ్ముకోవడం అలవాటుగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా విచారణ అధికారుల సమక్షంలో సిబ్బంది అవినీతికి పాల్పడింది అని చెప్పినప్పటికి అవేమి పట్టించుకోకుండా నివేదికను తయారు చేస్తున్నట్లు స్పష్టమవుతుందని అన్నారు. పాఠశాలలో ఉన్నటువంటి సీసీ కెమెరాలను అధికారులు పరిశీలించి నట్లయితే దోషలను గుర్తించవచ్చన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం కృషి చేయాల్సిన విద్యాశాఖ అధికారులు కూడా ఈ విషయంపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తుందని వారు తెలిపారు. గతంలో కూడా ఇదే పాఠశాలలో ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నప్పటికీ పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్నారు, ఇప్పటికైనా బియ్యం అమ్ముకున్న స్పెషల్ ఆఫీసర్ ను విధులనుండి తొలగించకపోతే సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ శ్రీకాంత్ పట్టణ నాయకులు ఎలియాజ్ తరుణ్ సునీల్ మోహన్ నాగేష్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

# లాభాల వాటా 40 శాతం చెల్లించాలని నిరాహార దీక్ష




**బెల్లంపల్లి, సెప్టెంబర్ 19, (జనంసాక్షి):** సింగరేణి సంస్థ లాభాల వాటా 40 చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24 చేపట్టే నిరాహార దీక్షను విజయవంతం చేయాలని టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి ఠాకూర్ మణిరామ్ సింగ్ కోరారు. శుక్రవారం ఆయన బెల్లంపల్లి పట్టణంలోని టీఎన్టీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సింగరేణి సంస్థ ప్రగతికి కార్మికులు, పునాదులుగా నిలుస్తున్న సింగరేణి ఉద్యోగులు 72 మిలియన్ టన్నుల లక్ష్యానికి గాను 69.06 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించి 96% టార్గెట్ ను చేరుకొని రికార్డ్ స్థాయి డిస్పాచ్ ను నమోదు చేశారన్నారు. 2024 – 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సింగరేణి సంస్థ నికర లాభాలను ప్రకటించి సింగరేణి కార్మికుల 40 శాతం లాభాల వాటా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లాభాల వాటా చెల్లించే తేదీని ఖరారు చేయాలని డిమాండ్ చేశారు. నూతన ట్రాన్స్ఫర్ విధానం రద్దు, సొంత ఇంటి పథకం, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతన చట్టం 26 వేల కంటే తగ్గకుండా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారంగా సింగరేణిలో కూడా అమలు చేయాలని, పర్మినెంట్ కార్మికులకు, కాంట్రాక్ట్ కార్మికులకు ఖాళీగా ఉన్న క్వార్టర్స్ ను అలాట్మెంట్ చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేసి ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చాలని, నూతన అండర్ గ్రౌండ్ మైన్స్, ఇన్కంటాక్స్ రద్దు, డిస్మిస్ కార్మికులకు తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని, పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈకార్యక్రమంలో టీఎన్టీయూసీ నాయకులు గద్దల నారాయణ, ఓ జీవరత్నం, ఎం వెంకటస్వామి, పాషా, డి చంద్రమౌళి, పంతం యాదగిరి, గంగయ్య, ఎస్ ఎస్ పాండే, బొల్లు మల్లయ్య, గంగాధర్ గౌడ్, రాజయ్య, సిహెచ్ రమేష్, మేకల నర్సింగ్, ఎం నవీన్, ఎస్ రవికుమార్ పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- జిల్లా వైద్యధికారి మధుసూదన్



**మల్హర్, సెప్టెంబర్19 (జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మాలహర్ రావు మండల పరదిలోని నాచారం గ్రామంలో శుక్రవారం రోజున జిల్లా వైద్యధికారి మధుసూదన్,జిల్లా మలేరియా అధికారి ఉమాదేవి ఆదేశాల మేరకు ఎపిడామిక్ టీం పర్యటించింది. గృహ సముదాయల చుట్టూ మురికి నీరు నిలువ లేకుండా చూసుకోవాలి. ప్రతి ఒక్కరూ ఇండ్ల చుట్టూ, పరిసరాలు శుభ్రంగా ఉండాలి. అపరి శుభ్రంగా ఉంటే డెంగ్యూ, టైపాయిడ్, మలేరియా ,చికెన్ గునియా,వంటి వ్యాదులు వస్తాయి అని అన్నారు. ఎపిడామిక్ టీం సభ్యులు గ్రామస్తులకు ఆరోగ్య జాగ్రత్తలు తెలిపారు. దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలి అని సూచించారు.

## కరపత్రాల ఆవిష్కరణ



**మంగపేట సెప్టెంబర్ 19(జనంసాక్షి):** ఈనెల 21న అంబేద్కర్ యువజన సంఘం 49వ వార్షికోత్సవ సందర్భంగా శుక్రవారం కరపత్రాలను ఆవిష్కరించారు. అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆధ్వర్యంలో రాజుపేట అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండలశాఖ అధ్యక్షుడు గుగ్గిళ్ళ సురేష్ మాట్లాడుతూ ఈనెల 21 తేదీ నాడు మండల కేంద్రంలో సంఘం ఏర్పడి 48 సంవత్సరాలు పూర్తి చేసుకొని 49 సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి వేడుకను వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి దికొండ కాంతారావు, సీనియర్ నాయకులు కర్రి శ్యాంబాబు, బియ్యం శ్రీను, కర్రి శ్రీను, నిమ్మ గడ్డ ప్రవీణ్, మంచాల నాగేంద్ర కుమార్, పూసల నరసింహారావు, గాదె శ్రీనివాస్ చారి, యాసం హరీష్, గంధం కిషోర్, మళ్ళ వెంకటకృష్ణ, సురేష్, సామేల్, సిద్దు, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఔసుల తండాలో పోషణ సంబరాలు

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** మండలంలోని ఔసుల తండా అంగన్వాడీ కేంద్రంలో పోషణ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పారిజాతం గర్భిణీలకు, తల్లులకు, చిన్నారులకు చిరుధాన్యాలు, పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు విజయ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల, పాల్గొన్నారు.



## గ్రామాల్లో అంబేద్కర్ సిద్ధాంతాలను కొనసాగించాలి



**మంగపేట సెప్టెంబర్ 19(జనంసాక్షి):** ప్రతి గ్రామ గ్రామాన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను, సిద్ధాంతాలను కొనసాగించాలని అంబేద్కర్ సంఘం మండలశాఖ అధ్యక్షుడు ఎంపెల్లి వీరాస్వామి అన్నారు. శుక్రవారం తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ కమిటీల ఆదేశాల మేరకు మండలంలోని పలు గ్రామాల్లో అంబేద్కర్ సంఘం నూతన గ్రామ కమిటీల ఏర్పాటు చేయడం జరిగింది అని వారన్నారు. మండలంలోని మల్లూరు, కోమటిపల్లి గ్రామ పంచాయతీలో పరిధిలో నూతన అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. మల్లూరు గ్రామ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా గుద్దేటి జంపయ్య, గడ్డం శ్రీనివాస్ కోమటిమల్లి గ్రామ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా గారే విష్ణు వర్ధన్, ఆశోద సతీష్ లను ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి గ్రామ గ్రామాన అంబేద్కర్ సిద్ధాంతాలను ఆశయాలను బలోపేతం చేసే విధంగా ముందుకు కొనసాగాలని వారు నూతన గ్రామ కమిటీలకు సూచించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఆదర్శలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

- బిఆకట్టుకున్న ఆదికావ్యం రామాయణ ప్రదర్శన




**కాటారం సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ లో శుక్రవారం ముందస్తు బతుకమ్మ, దసరా సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున విద్యార్థులు, విద్యార్థుల తల్లులు, స్థానిక మహిళలు తీరొక్క రంగు పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేయడంతో పండుగ వాతావరణం ముందుగానే నెలకొంది. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఆదికావ్యమైన రామాయణ ఇతిహాసంలోని విశేష దృశ్యాలను అద్భుతంగా ప్రదర్శించి వీక్షకులను అలరించారు. అనంతరం రావణాసురుడి దహనం, బాణసంచా ప్రదర్శన మరింత హోరుగా సాగింది. విద్యార్థుల వేషధారణలు, సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన కాటారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమలసమ్మయ్య, పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు లు మాట్లాడుతూ "బతుకమ్మ.. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల ప్రతీక అని, ఇలాంటి వేడుకలు పిల్లల్లో పండగల ప్రాశస్త్యాన్ని తెలియజేస్తయన్నారు. మన సంస్కృతిని భావితరాలకు చేరవేయడంలో ఈ కార్యక్రమాలు ముఖ్యపాత్ర పోషిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ జనగామ కృషిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ రూ.14 వేల చెక్కు పంపిణీ

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 19(జనంసాక్షి):** బాధితుడికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు రూ.14 వేలను నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కోరె కుమార స్వామి శుక్రవారం పంపిణీ చేశారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో చెన్నారావుపేట గ్రామానికి చీరబోయిన గణేష్ కు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ. 14 వేల చెక్కు మంజూరయ్యింది. ఆ చెక్కును బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గుగులోతు ఈర్య నాయక్, మాజీ సర్పంచ్ మేకల నర్సయ్య, నాయకులు బొంత శ్రీను, కుండె కుమార స్వామి, మెంతుల రమేష్, ఎల్లగౌడ్, బాబు, తోట రాము, చెవ్వ బక్కన్న, చంద్రమౌళి, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కందిక ప్రవీణ్ కుమార్, కొమురయ్య, జైపాల్ రెడ్డి, గుంజ రమేష్, యువజన కాంగ్రెస్ నాయకులు వనపర్తి శోభన్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం సింగరేణికి బకాయిలను వెంటనే చెల్లించాలి

- భూపాలపల్లి జిఎం కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మహాధర్నా




**భూపాలపల్లి, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** స్ట్రక్చర్ మీటింగ్లో ఒప్పుకున్న సమస్యలను సింగరేణి యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని లేదంటే సమ్మె కైనా సిద్ధమేనని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ హెచ్చరించారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిఎం కార్యాలయం ముందు సింగరేణి కార్మిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మోట పలుకుల రమేష్ మాట్లాడుతూ.. సింగరేణి యాజమాన్యం వాస్తవ లాభాలను ప్రకటించి 35 శాతం కార్మికులకు వాట చెల్లించాలన్నారు. కార్మిక సమస్యలు పరిష్కారం కావడం లేదని సిఎండీతో జరిగే స్ట్రక్చర్ మీటింగ్లను బహిష్కరించడం జరిగిందని తెలిపారు. కార్మికుల సొంతింటి కల నెరవేర్చే విధంగా చర్యలు చేపట్టాలని, అట్లాగే సింగరేణిలో నూతన గనులు రావాలని లేదంటే సింగరేణి భవిష్యత్తుకే ప్రమాదం అని తెలిపారు. సింగరేణి ప్రభుత్వం చెల్లించవలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు హైపర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, కార్మికుల కోసం హైదరాబాదులో కార్పొరేట్ హాస్పిటల్ ఏర్పాటు చేయాలన్నారు. స్ట్రక్చర్ మీటింగ్లో అంగీకరించిన హామీలకు సర్క్యులర్ జారీ చేయాలని, కోల్ ఇండియా మాదిరిగా పెర్క్స్పై ఇన్కమ్ టాక్స్ ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మిక సమస్యలు పరిష్కరించడంలో యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని, ఇప్పటికైనా యాజమాన్యం తన మొండి వైఖరిని వీడి కార్మిక సమస్యలు పరిష్కరించాలని రమేష్ డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిఎం కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, బ్రాంచ్ సెక్రటరీలు జి.సుధాకర్ రెడ్డి జి శ్రీనివాస్, నూకల చంద్రమౌళి, రవికుమార్, విజేందర్, తాళ్ల పోశం సప్ప కృష్ణమూర్తి నారాయణ తాళ్ల పోశం పాటు సుమారు 200 మంది కార్మికులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం 49వ ఆవిర్భావ దినోత్సవం కరపత్రం ఆవిష్కరణ

- రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొమ్మల అంబెడ్కర్



**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 103/7 ఉమ్మడి వరంగల్ జిల్లా తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి వరంగల్ జిల్లాలో జిల్లా పరిధిలోని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం అన్ని గ్రామ మండల జిల్లా శాఖలో యువజన సంఘం ఈ యొక్క సంఘాన్ని వరంగల్ జిల్లా యువజనలకు అందించిన గొప్ప అలుపెరుగని పోరాట యోధుడు కీర్తిశేషులు దళిత రత్న ప్రజారత్న రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ సభ్యులు భారతీయ బౌద్ధ మహాసభ జాతీయ కార్యదర్శి బొమ్మల కట్టయ్య. ఈ యొక్క సంఘం 49వ ఆవిర్భావ దినోత్సవ కరపత్రాన్ని శుక్రవారం కరీంనగర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మల అంబేద్కర్ మాట్లాడుతూ 1977 వసంతంలో సెప్టెంబర్ మాసం 21 తేదీన ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ యువజన సంఘాన్ని 103/7 రిజిస్ట్రేషన్ నెంబర్ అందించి. 10 24 గ్రామ శాఖలు 43 మండల శాఖలు ఏర్పాటు చేసి వరంగల్ జిల్లాకే కాక రాష్ట్రాలకు ఆదర్శప్రాయుడైనారు వారి ఆశీస్సులతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కాక ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో కూడా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ముందుకు సాగుతూ అనేక సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుంది అన్నారు.. అలాంటి సంఘం 49 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 49వ ఆవిర్భావ దినోత్సవం 21 సెప్టెంబర్ ఆదివారం రోజున జరుపు అన్ని గ్రామాల్లో మండలంలో జిల్లాలో పెద్ద ఎత్తున జరుపుకోవడానికి సన్నాహాలు చేస్తుంది.. ఇట్టి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మల అంబేద్కర్.. భవన కమిటీ అధ్యక్షులు నీళ్ల మల్లేశం. వార్డు పెద్దమనిషి కడారి కుమార్ కరీమాబాద్ యోజన సంఘం అధ్యక్షులు జక్కుల రాజు ప్రధాన కార్యదర్శి తరాల రవితేజ సారయ్య నీలం రాజు సురేష్. గాలి రజిని బొమ్మల రాహుల్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో స్వచ్ఛతా హీ సేవా

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 19, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పోచమ్మ చెరువు పరిసరాలను శుభ్రపరిచే ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. చెరువు చుట్టుపక్కల పేరుకుపోయిన చెత్తను తొలగించడం ద్వారా స్థానిక ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించే దిశగా చర్యలు తీసుకున్నారు. నాలుగో వార్డులోని పార్కులో పేరుకుపోయిన చెత్తను సిబ్బంది సమిష్టిగా తొలగించారు. పార్కును శుభ్రపరచి, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే దిశగా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రత్యక్షంగా పాల్గొని సిబ్బందికి పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. శుభ్రత కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా, ప్రజలందరూ కలిసికట్టుగా పాల్గొనాల్సిన అవసరం ఉందని అలా చేసినప్పుడే మన బెల్లంపల్లి పట్టణాన్ని చెత్త రహిత పట్టణముగా తీర్చి దిద్దగలమని తెలిపారు. పట్టణ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఈ విధమైన కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషించాలని కమిషనర్ కోరారు.



# ఎస్టీయూ నూతన సభ్యత్వ నమోదు



బెల్లంపల్లి, సెప్టెంబర్ 19, (జనంసాక్షి): బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలంగాణ టీచర్స్ యూనియన్ నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా ఎస్టియు మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బట్టారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల్ని రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర సంఘ బాధ్యుల దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకు వెళుతున్నామని, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్రోపాధ్యాయ సంఘం పెద్దన్న పాత్ర పోషిస్తుందని అన్నారు. నిరంతరం ఉపాధ్యాయుల సమస్యల పట్ల అలుపెరుగని పోరాటాలు చేస్తూ, ఉపాధ్యాయ సమస్యలు నిరంతరం పరిష్కరించడానికి సంఘం పనిచేస్తుందని అన్నారు. విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల సాధనకై 75 సంవత్సరాలుగా అలుపెరుగని కృషి చేస్తుందని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల సానుకూలంగా సంఘం స్పందిస్తుందని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన డీఏ, పీఆర్సీలను వెంటనే ప్రకటించాలని కోరారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, స్థానిక సంస్థల ఎన్నికలకంటే ముందే ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఒడిగే కృష్ణ, రాష్ట్ర కౌన్సిల్ బాధ్యులు వి కరుణాకర్, మాజీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ బాబు, పాఠశాల ఇంచార్జ్ ఉపాధ్యాయినీ బి మాధవి, బెల్లంపల్లి మండలాధ్యక్షులు బి సతీష్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయునీ, పాల్గొన్నారు.

# ప్రభుత్వ విధానాల ఫలితమే వ్యవసాయ సంక్షోభం

- తెలంగాణ రైతు సంఘ.రాష్ట్ర అధ్యక్షులు.పోతినేని సుదర్శన్ రావు



**వరంగల్ ఎంజీఎం, సెప్టెంబర్ 19(జనంసాక్షి):** మన దేశంలో మూడింట రెండొంతుల జనాభాకు ఆధారంగా ఉన్న వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉన్నదని తెలంగాణ రైతు సంఘం లిరాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. పల్లం కన్వెన్షన్ హాల్ లో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులను రైతు సంఘం సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి ప్రారంభించారు . తరగతులకు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ సరళీకరణ ఆర్థిక విధానాలు దేశ ఆర్థిక వ్యవస్థలో నిర్మాణాత్మక మార్పులను వేగవంతం చెయ్యడంలో విఫలం చెందాయి. వ్యవసాయంలో అతి తక్కువ వృద్ధిరేటు ఉన్న కారణంగా సగానికి పైగా వ్యవసాయ కుటుంబాలు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల కొనుగోలు శక్తి బాగా తగ్గింది. వ్యవసాయ వృద్ధిరేటు తక్కువగా ఉన్న కారణంగా పారిశ్రామిక వృద్ధి రేటుపై ప్రతికూల ప్రభావం పడిందని అన్నారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు వ్యవసాయ రంగానికి ప్రమాదం తెచ్చిపెట్టాయని అన్నారు. రైతులు బహుళజాతి కార్పొరేషన్లపై ఆధారపడేవారిగా మారిపోతున్నారు అని అన్నారు. చిన్న, సన్నకారు రైతులను పీల్చి పిప్పి చేస్తున్నాయి. వాస్తవానికి రైతుల ఆదాయాలు బాగా పడిపోయాయి. నయా ఉదారవాద విధానాల ఫలితంగా ఏర్పడిన తీవ్ర వ్యవసాయ సంక్షోభం, లక్షలాది మంది రైతుల ఆత్మహత్యలకు దారి తీసింది. పెట్టుబడికి అయిన ఖర్చుకు అదనంగా యాభై శాతం కలిపి మద్దతు ధరగా హామీ ఇవ్వాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, పెట్రోల్-డీజిల్-గ్యాస్ ధరలను సగానికి తగ్గించాలని, రైతులు-వ్యవసాయ కార్మికుల రుణాలను పూర్తిగా రద్దు చేయాలని, ఇన్సూరెన్స్ కంపెనీలకు కాకుండా బాధల్లో ఉన్న రైతాంగానికి పంట బీమా పథకం ద్వారా లబ్ది చేకూర్చాలని, సన్న-చిన్నకారు రైతులకు తక్కువ వడ్డీతో రుణ సౌకర్యం కల్పించాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద వ్యవసాయ కార్మికులకు రెట్టింపు పని దినాలు, రెట్టింపు వేతనాలను అమలు చేయాలని, గిరిజన రైతులకు అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయాలని, రైతుల నుండి బలవంతంగా భూసేకరణను నిలిపి వేయాలని, భూ సంస్కరణలను చేపట్టాలని, కోరుతూ పోరాటాలను ఉధృతంగా జరపాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ కంపెనీల అనుకూల విధానాలను అమలు చేస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతాంగ ఉద్యమాలను తీవ్రతరం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో లితెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, డి బాల్ రెడ్డి, మాటూరి బాలరాజు గౌడ్,లిరాష్ట్ర ఉపాధ్యక్షులు మాదినేని రమేష్, బుర్రి శ్రీరాములు, శెట్టి వెంకన్న, వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పుచ్చకాయల కృష్ణారెడ్డి, ఈసంపల్లి బాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం చుక్కయ్య, భూక్యా చందునాయక్, తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు పట్టణంలో డబుల్ బెడ్ రూమ్‌ల వద్ద లబ్ధిదారుల బతుకమ్మ ఆట

- విజయదశమి కి గృహప్రవేశాలు
- ఇళ్ల పంపిణీ చేయాలని సిపిఐ ఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, మహమ్మద్ యాకూబ్



**తొర్రూరు, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** మహబూబాద్ జిల్లా తొర్రూరు పట్టణం గోపాల గిరి క్రాస్ రోడ్ లో నిర్మించిన డబల్ బెడ్ రూములు అర్హులైన పేదలకు ఇవ్వాలని శుక్రవారం డబుల్ బెడ్ రూమ్ ల వద్ద అర్హులైన పేద మహిళలందరూ బతకమ్మ ఆట ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం) మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు మహమ్మద్ యాకోబు, జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ లు సంయుక్తంగా మాట్లాడు తూగత నాలుగు నెలల నుంచి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుపోయి అర్హులైన పేదలకు ఇల్లు ఇవ్వాలని సిపిఐ (ఎం) పార్టీ ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలు చేసామన్నారు. ఆయన అధికారుల్లో స్పందన లేకపోవడంతో అర్హులైన పేద మహిళలు డబల్ బెడ్ రూమ్ ల వద్ద బతుకమ్మ పండుగను చేస్తూ, పాటలు పాడుతూ నిరసన తెలిపారు. ఈరోజు నుంచి తొమ్మిది రోజులు బతకమ్మ నిరసనలు తెలుపుతామని విజయదశమి దసరా పండుగ రోజు అర్హులైన పేదలతో గృహప్రవేశాలు చేస్తామని సిపిఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి యాకూబ్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ లు హెచ్చరించారు. గత ప్రభుత్వంలో నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఈ ఇండ్లను ఆ ప్రభుత్వం ఇవ్వలేక, ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన ఈ ప్రభుత్వం అయినా ప్రజల పక్షాన ఉంటుందని పేదలం దరూ ఆశిస్తున్నారు అని అన్నారు. ఇప్పటికైనా అధికారులు ఇచ్చిన మాటపై లబ్ధిదారులను ఎంపిక చేయాలని వారు కోరారు. లేనియెడల విజయదశమి సందర్భంగా లబ్ధిదారులతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆక్రమించి గృహప్రవేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు జమ్ముల శ్రీను, డొనక దరగయ్య, బొల్లం మమత, ధరావత్ యాకన్న, తిమ్మిటి రవి, ఎస్.కె అమీర్, కొమ్మనబోయిన యాకయ్య, డబల్ బెడ్ రూమ్ అర్హులైన పేద లు శ్రీలత, శోభ, ఎస్ కె సెమినా, వరలక్ష్మి, ఎండి అమీనా, అరుణ, నాగమణి, ధర్మయ్య, రేణుక, కరుణ శ్రీ, యకమ్మ, గద్దల మంజుల, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సేవా సంకల్పమే సేవా తరుణి లక్ష్యం



**తొర్రూరు, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** నిరుపేదలకు సేవలు అందించడమే సేవా తరుణి లక్ష్యమని లయన్స్ సేవా తరుణి అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవి రెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి ఆధ్వర్యంలో డిస్టిక్ 320ఎఫ్ జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ కొడి చంద్రశేఖర్ ఆర్య , లయన్ డాక్టర్ రాజేశ్వరి ల పుట్టినరోజు సందర్భంగా మల్లికాంబ మనోవికాస కేంద్రంలో 170 మంది చిన్నారులకు అల్పాహార వితరణ, చింతలపల్లి గ్రామంలో నిరుపేద వృద్ధ మహిళలకు బియ్యం, నిత్యావసర సరుకులు, చీరల పంపిణీ ,పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటారు. గవర్నర్ కోరిక మేరకు క్లబ్ లోకి నూతన సభ్యురాలిని చేర్చుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్టిక్ చీఫ్ సెక్రటరీ సర్వీసెస్ లయన్ మార్గం ప్రభాకర్, డిస్టిక్ జీఎస్టి కోఆర్డినేటర్ లయన్ రేవూరి రమణారెడ్డి, డిస్టిక్ జి ఎల్ టి కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ వేలూరి శారద, డిస్టిక్ క్యాబినెట్ మెంబర్ లయన్ డాక్టర్ ఎస్ నాగవాణి, లయన్ ఉమా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై పశువులు తిరిగితే

## గోశాలకు తరలిస్తాం



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 19, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలో రోడ్లపై పశువులు సంచరిస్తే గోశాలకు తరలిస్తామని మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ హెచ్చరించారు. మున్సిపల్ పరిధిలో పశువులు సంచరిస్తున్నందున ప్రమాదాలు చోటుచేసు కుంటున్నాయని అన్నారు. పశువుల యజమానులు పశువులను తమ ఇళ్ల వద్ద కట్టేసుకోవాలని, లేకుంటే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పశువులను గోశాలకు తరలిస్తామని చెప్పా రు. మూడు రోజుల్లోగా రోడ్లపై వదిలేసిన పశువులను యజ మానులు తీసుకెళ్లాలని సూచించారు.

# ఆలయ అభివృద్ధికి మంత్రి సీతక్క

## సహకారం మరువలేనిది

– ఆలయ అభివృద్ధికి నిధుల కేటాయింపు పై హర్షం వ్యక్తపరిచిన ఆలయ చైర్మన్ సురేష్



**మంగపేట సెప్టెంబర్ 19(జనంసాక్షి):** రెండవ యాదగిరిగుట్టగా సుప్రసిద్ధి చెందిన స్వయంభువు మల్లూరు క్షేత్రం హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆల యం అభివృద్ధికి నిధులు కేటాయింపు పై హర్షం వ్యక్తపరిచిన ఆలయ చైర్మన్ యర్రంగారి సురేష్. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి మంత్రి సీతక్క ప్రత్యేక నిధులు కేటాయింపుపై మంత్రి సీతక్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేటా యించిన నిధులతో వసతి గృహం, కళ్యాణ మండపం, పార్కింగ్ ప్రదేశం, డబుల్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ అలాగే వికలాంగులు, పెద్ద వయసు గల వారు మెట్లు ఎక్కడంలో ఇబ్బందులు పడుతున్న సందర్భంగా వారి కోసం ప్రత్యేకంగా లిఫ్ట్ ఏర్పాటు కు నిధులను కేటాయించడం జరుగుతుందని అలాగే ఆలయ పరిసర ప్రాంతాల్లో సుందరీకరణ, మరుగుదొడ్లు, స్నానాల ఘట్టాలను అభివృద్ధి నిధులను వినియోగించడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.


# కాటారంలో యూరియా కోసం రోడ్డెక్కిన రైతన్నలు



**కాటారం సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన రైతన్నలు వారి కుటుంబాలు యూరియా కోసం కాటారం మండల కేంద్రానికి వచ్చారు. రైతులు పంట వేసి రెండు నెలలు దాటిన ఇప్పటికి కొందరు రైతులు యూరియా బస్తాలు దొరకలేదని ఆవేదన చెందారు. ఇంటి పని వదులుకొని భార్యాభర్తలు కుటుంబంలో మొత్తం రోడ్డుపైనే కాలం వెళ్లదీస్తున్నారు .వరి పంటకు చివరిగా మూడోసారి వేయాల్సిన అవసరం ఉంది, బస్తాలు లేక వేయలేదని రైతులు మీడియా ముందు ఆవేదన వెళ్లబోసుకున్నారు. ఉదయం నుంచి కాపలా ఉన్న ఒక బస్తా మాత్రమే దొరికితే వ్యవసాయానికి అంతటికి కుటుంబానికి పత్తి వరి పంటలకు ఎలా సరిపోతుందని అంటున్నారు .ప్రభుత్వ స్పందించి కేంద్రం వద్ద అదనపు యూరియా అడిగి సమస్యను తీర్చాలని వేడుకుంటున్నారు.

# మంచినీటి బావిలో కొంగ కళేబరం...!

- పేరుకుపోయిన చెత్తాచెదారం
- కలుషితమవుతున్న తాగునీరు
- పట్టించుకోని సంబంధిత అధికారులు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** మంచినీటి బావిలో కొంగ కళేబరంతో పాటు చెత్తాచెదారం పేరుకుపోయింది. దీంతో తాగునీరు మొత్తం కలుషితమవుతుంది. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు బాహాటంగా వినిపిస్తున్నాయి. చెన్నారావుపేట గ్రామ శివారులోని పాత పోచమ్మ ఆలయం పక్కన ఉన్న ప్రభుత్వ మంచినీటి బావిలో కొంగ చనిపోయి కుళ్లిపోయి ఉంది. అంతేకాక పిట్టగూళ్ళు, చెత్తాచెదారంతో నిండిపోయి దర్శనమిస్తుంది. వీటి మూలంగా త్రాగునీరు మొత్తం కలుషితమ వుతుందని ఆ నీటినే నల్లాల ద్వారా ప్రతిరోజు ఉదయం వదులుతున్నారని ఆ నీటిని వినియోగించడం వల్ల రోగాల బారిన పడే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత గ్రామపంచాయతీ అధికారులకు తెలిపిన తమకు ఏమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు వెంటనే త్రాగునీరు కలుషితం కాకుండా చూసి మంచినీటి బావిలో ఉన్న కొంగ కళేబరాన్ని, చెత్తాచెదారాన్ని తొలగించి క్లోరినేషన్ చేయించి స్వచ్ఛమైన తాగునీటిని గ్రామస్తులకు అందే విధంగా చూడాలని సీనియర్ సిటిజన్స్ క్లబ్ చెన్నారావుపేట బాధ్యులు కవి ములుక సాంబయ్య కోరుతున్నారు.

## గ్రామ పాలన అధికారులతో ప్రత్యేక సమావేశం



**ఖానాపూర్ సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** మండలంలో బాధ్యతలు తీసుకున్న నూతన గ్రామ పాలన అధికారులతో మండల రెవెన్యూ అధికారులు నగేష్, సత్యనారాయణలు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. శుక్రవారం ఈ సందర్భంగా తాహసిల్ కార్యాలయంలో వారికి పలు సూచనలు చేశారు. గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండాలని రానున్న ఎన్నికల దృష్ట్యా ఓటరు జాబితాను కులం కుశంగా పరిశీలించాలని అన్నారు. నూతన జాబితా పాత జాబితాలను పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులతో పాటు గ్రామ పాలనా అధికారులు పాల్గొన్నారు.

## సాహితీ కిరిటీ జాతీయ పురస్కారానికి

### డా..తుమ్మల దేవరావ్ ఎంపిక



**లకెట్టిపేట, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** శ్రీ శ్రీ కళావేదిక "సాహితీ కిరిటీ జాతీయ పురస్కారానికి డా..తుమ్మల దేవరావ్ ఎంపిక. అంతర్జాతీయ స్థాయి గుర్తింపుపొంది, అనేక సాహితీ సభలు నిర్వహించి ప్రపంచరికా ర్డులు నెలకొల్పిన శ్రీ శ్రీ కళావేదిక ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి "సాహితీ కిరిటీ "పురస్కారానికి లకెట్టిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేసే సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు, ప్రముఖకవి, చరిత్ర పరిశోదకుడు డా. తుమ్మల దేవరావ్ ఎంపిక అయినట్లు సంస్థ అంతర్జాతీయ అధ్యక్షులు డా. కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ భూషణంలు ఎంపిక పత్రంలో తెలియజేశారు. తుమ్మల దేవరావ్ గత 30 సం రాలుగా సాహితీ రంగంలో కవిత్వం, కథ, వ్యాసాలు, హైకూలు, చరిత్ర పరిశోదన రంగాల్లో విస్తృతంగా సేవలందిస్తున్నారు. వీరి రచనలకు రాష్ట్ర, జాతీయ స్థాయి పురస్కారాలు ఎన్నో వరించాయి. ఈ మధ్యనే తెలుగు యూనివర్సిటీ పరిశోదన విభాగంలో కీర్తి పురస్కారానికి ఎంపిక చేశారు. వీరు రచించిన కచ్చురం, మట్టిపాదాలు, గడ్డిపూలు, నిర్మల్ జిల్లా సాహిత్య చరిత్ర, నిర్మల్ కథలు ఎంతో ప్రసిద్ధి చెందడమే గాక సినారే జాతీయ సాహితీ పురస్కారానికి ఎంపికఅయినది. వీరి రచనలపై వివిధ యూనివర్సిటీ లల్లో పరిశోదనకు ఎంచుకున్నారు సాహితీ కిరీటి పురస్కారం రావడం తో సాహితీ మిత్రులు డా. దామెర రాములు,డా.చక్రాధారి, పత్తి శివప్రసాద్, నేరెళ్ల హన్మంతు, కామరపు జగదీశ్వర్, అబ్బిడి రాజేశ్వర్ రెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు. ఈనెల 28వ తేదీ నాడు హైదరాబాదులోని బిర్లా ఆడిటోరియంలో పురస్కారాన్ని ప్రధానం చేయనున్నారు.

## జోనల్ స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు అభినందనలు

- మండల విద్యాశాఖ అధికారి జె. రవికుమార్.

**గూడూరు, సెప్టెంబర్19 (జనంసాక్షి) :** గూడూరు మండల స్థాయి 69వ, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కబడ్డీ,ఖో -ఖో,వాలీబాల్,ఎంపిక క్రీడత్సవాల్లో మండలంలోని వివిధ పాఠశాలల నుండి 600 మంది విద్యార్థులు పాల్గొన్నారని, ఎంపికైన వారికీ అక్టోబర్లో నిర్వహించే గూడూరు జోనల్ స్థాయి క్రీడలు కబడ్డీ,వాలీబాల్,ఖో-ఖో,లలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను అండర్ 17సంవత్సరాల బాయ్స్, గర్ల్స్,అండ్ 14 సంవత్సరాల బాయ్స్,గర్ల్స్ టీం లను ఎంపిక చేయడం జరిగిందని,జోనల్ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను గూడూరు మండల విద్యాశాఖ అధికారి జె.రవికుమార్,బాయ్స్ హై స్కూల్ హెడ్మాస్టర్ సత్యనారాయణ,గర్ల్స్ హై స్కూల్ హెడ్మాస్టర్ సుజాత,అదేవిధంగా ఒలంపిక అసోసియేషన్ మండల అధ్యక్షులు రేగ పాపయ్య వీరందరు కలసి విద్యార్థిని,విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో గూడూరు మండల క్రీడల సెక్రటరీ గుమ్మడి వెంకటేశ్వర్లు, జోనల్ సెక్రటరీ తురుస వెంకటేశ్వర్లు,వ్యాయామ విద్య ఉపాధ్యాయులు సిద్ధ బోయిన వెంకన్న,జి. బిక్షపతి, బి.పుష్పలీల, జి.లక్ష్మి,ఎం.ప్రవీణ్,నిర్మల, కలసి కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.



## ప్రభుత్వ డిగ్రీ , పీజీ కళాశాలలో అంబరాన్నింటిన బతుకమ్మ సంబరాలు

- కళాశాల మైదానంలో బతుకమ్మను పేర్చి, ఆడి, ఆనందించిన మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 19, (జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలలో భాగమైన బతుకమ్మ పండుగ సంబరాలు శుక్రవారం బెల్లంపల్లి డిగ్రీ, పీజీ కళాశాలలో అంబరాన్నంటాయి. కళాశాల విమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థిని, విద్యార్థులకు, అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

**- ఆటపాటలతో ఆకట్టుకున్న వేడుక:** ముందస్తు బతుకమ్మ సంబరాల కోసం కళాశాల మైదానంలో పెద్ద ఎత్తున షామియానా ఏర్పాటు చేశారు. అనంతరం మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. అనంతరం ప్రిన్సిపాల్ మరియు ఇతర అధ్యాపకులు కొబ్బరికాయలు కొట్టి బతుకమ్మ ఆటను ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు, విద్యార్థులు అందరూ కూడా బతుకమ్మ ఆడారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. వెళ్లి రా బతుకమ్మ.. మళ్లీ రా బతుకమ్మ.. అంటూ ఆటపాటలతో హోరెత్తించారు. బతుకమ్మ పాటలకు తగ్గట్టుగా నృత్యాలు చేస్తూ కార్యక్రమాన్ని ఆద్యంతం ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. అనంతరం బతుకమ్మలను స్థానిక పోచమ్మ చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ ఎంఏ రేష్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, సూపరింటెండెంట్ పుప్పాల శ్రీనివాస్, భోజనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో

**- జీఎం కార్యాలయము ముట్టడి**




**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** సింగరేణి యాజమాన్యం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, 2024 -25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి 35% లాభాల వాటా ఇవ్వాలని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ శుక్రవారం రోజున శ్రీరాంపూర్ సింగరేణి జీఎం కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ బోర్డ్ సమావేశం జరిగి నెల రోజుల కాలం పూర్తయిన ఎందుకు వాస్తవ లాభాలను సింగరేణి యాజమాన్యం ప్రకటించడం లేదని, గుర్తింపు కార్మిక సంఘం తో జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో యాజమాన్యం అంగీకరించిన అంశాలపై సర్క్యులర్లు నేటి వరకు జారీ చేయడం లేదన్నారు. నిరసనగా ఈనెల 12వ తేదీనా జరిగిన స్ట్రక్చర్ సమావేశాన్ని బహిష్కరించామని తెలిపారు.మెడికల్ బోర్డును కూడా నిర్వహించడం లేదని వెంటనే మెడికల్ బోర్డును ప్రతినెల నిర్వహించాలని, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. యాజమాన్యం వెంటనే లాభాలను ప్రకటించి లాభాల్లో 35% కార్మికులకు చెల్లించాలని గత సమావేశాల్లో యాజమాన్యం అంగీకరించిన అంశాలపై సర్క్యులర్లను విడుదల చేయాలని లేని పక్షంలో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని,అవసరమైతే నోటీసు ఇచ్చి సమ్మెకైనా వెనకాడ బోమని ఈ సందర్భంగా యాజమాన్యాన్ని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య,ముష్కే సమ్మయ్య,బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా,బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు,బ్రాంచ్ సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య,మైనింగ్ స్టాప్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి వంగ రాజేశ్వరరావు,కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్,జీఎం కమిటీ చర్చల ప్రతినిధులు సంపత్,ప్రసాద్ రెడ్డి,బద్రి బుచ్చయ్య,ఫిట్ కార్యదర్శిలు మోతే లచ్చన్న,నవీన్ రెడ్డి,అగు శ్రీకాంత్, సంఘం సదానందం పాల్గొన్నారు.

## సిద్ధార్థలో ముందస్తుగా బతుకమ్మ పండుగ వేడుకలు

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్లో ముందస్తుగా బతకమ్మ పండుగ వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు, ఉపాధ్యాయులు కలిసి రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆటపాటలు పాడారు. ఈ సందర్భంగా సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది విజయగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని అన్నారు. తెలంగాణలో అతిపెద్ద పూల పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. తొమ్మిది రోజులపాటు మహిళలు ఆనందోత్సవాల నడుమ వైబోపేతంగా జరుపుకునే పండుగ బతుకమ్మ అని కొనియాడారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను పెంపొందించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అండెం స్వరూప కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయినీలు ముదురు పద్మ, రోజా రాణి, స్వప్న, నామాల సృజన, శైలజ, శిరీష, రజిత, దివ్య జ్యోతి, స్రవంతి, రమాదేవి, గీత, సంధ్య, రోజా, శ్రావణి, రమ, స్వాతి, లావణ్య, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పైడాకుల అశోక్ జన్మదిన వేడుకలు



**వాజేడు సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ 40 జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా వాజేడు మండలం ధర్మవరం గ్రామంలో శుక్రవారం నిర్వహించడం జరిగింది ఈ వేడుకలకు ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అహర్నిశలు కష్టపడుతూ ములుగు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవిస్తూ పార్టీని మరింతగా అభివృద్ధి చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వాజేడు అధ్యక్షులు గౌరవరం సర్వేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు ములుగు జిల్లా యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లగాస్ రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట నరసింహారావు దరిశెట్టి రాంబాబు బొల్లి రమేష్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విధులు బహిష్కరించిన న్యాయవాదులు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయవాదులు విధులు బహిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలు న్యాయవాదులపై వరుసగా జరుగుతున్న భౌతిక దాడులను ఖండిస్తూ భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ న్యాయవాదులు స్వచ్ఛందంగా విధులు బహిష్కరించారు. బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ వాలా శ్రవణ్ రావు మాట్లాడుతూ ఈ నెల 17న నాగర్ కర్నూల్ బార్ అసోసియేషన్ సభ్యులు సాయి కుమార్, నాంపల్లి సీటీ సివిల్ కోర్ట్ కు చెందిన హనుమంత్ నాయక్ పై జరిగిన భౌతికదాడిని తీవ్రంగా ఖండించారు. అలాగే బార్ కౌన్సిల్ అఫ్ ఇండియా ఎస్ఏ న్యాయవాది విష్ణువర్ధన్ రెడ్డి అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్ట సభల్లో న్యాయవాదుల రక్షణ చట్టం ప్రవేశ పెట్టి, తమ చిత్త శుద్ధిని చాటుకోవాలని అన్నారు. దేశ వ్యాప్తంగా న్యాయవాదులు సాధారణ పౌరుడి నుండి మొదలుకొని, దేశ రాష్ట్రపతి వరకు న్యాయ సేవలు అందిస్తూ రాజ్యాంగాన్ని కాపాడే ఒక రక్షణ కవచం లాగ, నిత్యం పనిచేస్తున్నారని అన్నారు. పౌర హక్కులను కాపాడే సామాజిక కార్యకర్త, ఇంజనీర్ న్యాయవాది అని చెప్పారు. చట్టం ముందు అందరూ సమానులేనని తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ బల్ల మహేందర్, జాయింట్ సెక్రటరీ సంగం రవీందర్, కోశాధికారి మంగళపల్లి రాజ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు భూక్యా రమేష్ నాయక్, వేషాల రవీందర్, సీనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

# బస్సు యాత్రను విజయవంతం చేయాలి



**ఆత్మకూరు, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** ఈ నెల 20న తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో చేపట్టే బస్సు యాత్రను విజయవంతం చేయాలని టీయూఎఫ్ హన్మకొండ జిల్లా కార్యదర్శి ఈర్సండ్ల సదానందం పిలుపునిచ్చారు. ఆత్మకూరు మండల కేంద్రంలో ఉద్యమకారుల సన్నహాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ధ్యేయంగా పనిచేశామని తెలంగాణ ఏర్పాటు దశాబ్ద కాలం అవుతున్నప్పటికీ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. ఉద్యమ కారుల హక్కుల సాధన కోసం బస్సు యాత్ర నిర్వహించడం జరుగుతుందని. ఉద్యమకారుల ఫోరం హనుమకొండ జిల్లా కార్యదర్శి ఇర్సడ్ల సదానందం మాట్లాడుతూ.. అప్పటి కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీల డిమాండ్ సాధనకై పోరాడుదాం 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మెనీ ఫెస్టిలో పెట్టిన దాన్ని ప్రెస్ మీట్ లో ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలము నెలకు రూపాయలు 25000 పెన్షన్ అందజేస్తామని హామీ ఇచ్చింది. అయితే ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల హామీలను విశ్వసించడమే కాకుండా తెలంగాణ ఉద్యమకారులకు యోగక్షేమాలను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల ఉద్యమకారులో తీవ్రమైన అసంతృప్తి నెలకొని ఉంది. ఈ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేయడం కోసం తెలంగాణ ఉద్యమకారుల పోరమ్ ఆధ్వర్యంలో ఇప్పటికే పలు మార్లు మెమోరాండం లు సమర్పించడం జరిగింది. ప్రతి జిల్లాలో నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అయినా ప్రభుత్వం నుంచి తగిన స్పందన లేకపోవడంతో ఉద్యమకారులు మరింత బలంగా తమ హక్కుల కోసం పోరాడే నిర్ణయం తీసుకున్నారు ఈ నేపథ్యంలో ఈనెల 21 ఆదివారం బస్సు యాత్రలో భాగంగా 584 మండలాలు తిరుగుటకు నిర్ణయించినారు. అందులో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ బృందం ఆత్మకూరు మండల కేంద్రంకు నాలుగు గంటలకు వస్తున్నందున తెలంగాణ ఉద్యమకారులు విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం. ఈబస్సు యాత్రలో తెలంగాణ ఉద్యమకారులు అందరు పెద్ద సంఖ్యలో పాల్గొని మన గలాన్ని మన నినాదాన్ని ప్రభుత్వం వరకు తీసుకెళ్లాలని మన హక్కుల కోసం సమైక్యంగా నిలవాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం పిలుపునిస్తుంది. తెలంగాణ రాష్ట్రంకోసం పోరాడినఉద్యమ కారులందరూ రావాల్సిందిగా కోరుచున్నాము. మండల అధ్యక్షుడు ఎండి బాబు మియా (చిరు) జిల్లా నాయకులు రాయరాకుల రవీందర్ తెలంగాణ ఉద్యమకారులు ఆత్మకూరు మాజీ సర్పంచ్ నాగేలి సామెల్, కోల రాజేందర్ గౌడ్, జల్లెల రాజు, జిల్లపెల్లి చిన్న సారయ్య, వంగేటి ప్రభాకర్, లక్కర్సు లింగమూర్తి,తోట గణపతి, నాగేల్లి స్వామి, జన్నారపు బిక్షపతి, పులిచేరు పైడి, పెరుమళ్ళ స్వామి, తనుగుల ప్రభాకర్, తనుగుల సాంబయ్య, పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించిన స్వేరోస్

**పర్వతగిరి సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** పర్వతగిరి మండలంలో జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను స్వేరోస్ పర్వతగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు సత్కరించడం జరిగింది. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఇటీవల ఎంపిక చేసిన జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు గ్రహీతలల్లో పర్వతగిరి మండలానికి చెందిన ఉపాధ్యాయులు పర్వతగిరి కస్తూరిబా గాంధీ స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా , అనంతారం ప్రాథమికోన్నత పాఠశాల హెడ్మాస్టర్ శివశంకర్ , రోటరీ క్లబ్ వారిచే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన కస్తూరిబా గాంధీ సోషల్ సి ఆర్ టి రజిత స్వేరోస్ పర్వతగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది. కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సత్కార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అవడం వెనకాల ఆ ఉపాధ్యాయుల విశేషమైన కృషి దాగుంది అని అన్నారు.

అలాంటి ఉత్తమ ఉపాధ్యాయుల సమక్షంలో తర్ఫీదు పొందుతున్న విద్యార్థులు జీవితం లో గొప్పవారు అవ్వాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రవీణ్ స్వేరో , వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి గారె జయరాజ్ స్వేరో, ఉమెన్స్ కమిటీ జిల్లా అధ్యక్షులు తేజస్విని స్వేరో పర్వతగిరి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎద్దు రాహుల్ స్వేరో, ధరావత్ జీవన్ స్వేరో మండల నాయకులు గౌతమ్ స్వేరో, కార్తిక్ స్వేరో తదితరులు పాల్గొన్నారు.

## సదరం సమస్యల పరిష్కారం : స్పందన దివ్యాంగుల సంఘం హామీ

**సారంగాపూర్,సెప్టెంబర్19 (జనంసాక్షి):** నిర్మల్ జిల్లాలో దివ్యాంగుల సదరం సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని స్పందన దివ్యాంగుల నిర్మల్ జిల్లా అధ్యక్షులు ఇసాక్ అలీ మరియు స్పందన దివ్యంగుల నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాక్ పెల్లి సురేందర్ బైంసా మార్కెట్ లో తెల్పినరు. సదరం క్యాంపు నకు వచ్చే దివ్యంగులు తమ వెంట హాస్పిటల్ రిపోర్ట్ లు, తీసుక రావాలని, వినికిడి లోపం ఉన్నవారు హైదరాబాద్ లోని కోఠి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి రిపోర్ట్ లు పొందాలని సూచించారు. సదరం సర్టిఫికెట్ ఉన్న, యూనిక్ డిజేబుల్డ్ కార్డు లేని నిర్మల్ జిల్లాల్లో ఉన్న దివ్యాంగులు ఆన్లైన్లో చేసుకోవాలని స్పందన దివ్యాంగుల సంఘం తరఫున కోరుచున్నాము.ఈ కార్యక్రమం లో కుబీర్ మండల అధ్యక్షులు పుప్పాల పిరజీ, వికలాంగుల సాక్షం జిల్లా అధ్యక్షులు పంచాగుడి మహేష్ దివ్యంగులు పాల్గొన్నారు



## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కోఆర్డినేటర్‌గా తుడుం వెంకటేష్ ఎన్నిక



**శాయంపేట, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** శాయంపేట మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజనీకాంత్ ఆదేశం మేరకు హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్ గా తుడుము వెంకటేష్ ని టియుఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పొడి శెట్టి గణేష్ నియమించి నియమక పత్రం అందజేశామని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల కు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టియుఎఫ్ హనుమకొండ జిల్లా యూత్ అధ్యక్షులు కొమ్ముల శివ, శాయంపేట టౌన్ అధ్యక్షులు రంగు మహేందర్ ,జిల్లా ఉపాధ్యక్షులు పల్లెబోయిన సారయ్య ,యూత్ నాయకులు బెరుగు రాకేష్ ,పెంబర్తి వినయ్, ఎర్ర తిరుపతిరెడ్డి, తుమ్మ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎంఎస్ యూనియన్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

- పాల్గొననున్న యూనియన్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత




**శ్రీరాంపూర్(జనంసాక్షి):** అఖిల భారత సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్) గౌరవ అధ్యక్షురాలు,తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈనెల 23వ తేదీన యూనియన్ ఆధ్వర్యంలో జరిగే బతుకమ్మ వేడుకలలో పాల్గొనేందుకు శ్రీరాంపూర్ ఏరియాలోని ప్రగతి మైదానంకు రావడం జరుగుతున్నదని హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ బతుకమ్మ పండుగను ప్రపంచానికి పరిచయం చేసింది కల్వకుంట్ల కవిత అని,కొన్ని సంఘాలు కవితపై అసత్య ప్రచారం మానుకొని ఉద్యోగుల సమస్యలపై పోరాడాలని, ఇప్పటివరకు సింగరేణిలో గెలిచిన సంఘాలు ఉన్న హక్కులను పోగొట్టే ప్రయత్నం చేశాయని,ఉద్యోగులపై ప్రేమ ఉంటే సొంత ఇంటి పథకం,ఆదాయపు పన్ను మినహాయింపుపై, విఆర్ఎస్ స్కీం కొరకు సమ్మెలు ,ధర్నాలు చేయాలని అన్నారు.కార్మిక కుటుంబాలు,ప్రాంత వాసులు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఉత్సవాలు విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ వి.అనిల్ రెడ్డి,కార్యదర్శి పానుగంటి అశోక్ కుమార్,నాయకులు గోళ్ళ సత్తన్న,తుల అనిల్,లక్ష్మణ్, వెంకటస్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**సారంగాపూర్ సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** సారంగాపూర్ మండలం దుప్య తండ గ్రామంలో సెప్టెంబర్ 23 నుండి క్రికెట్ ఆధార్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి హాజరవ్వాలంటూ మాజీ సర్పంచ్ ప్రహ్లాద్ రూరల్ సీఐ, సారంగాపూర్ ఎస్ఐకి ఆహ్వానం తెలిపారు. క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని తెలిపారు.



# హైదరాబాద్ కు తరలిన లంబాడీలు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** హైదరాబాదులో శుక్రవారం జరిగిన లంబాడీల ఆత్మగౌరవ సభకు లంబాడీలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. నర్సంపేటకు చెందిన ప్రముఖ డాక్టర్ ఉదయ్ సింగ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే లంబాడీల ఆత్మగౌరవ సభకు తరలిపోయారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా సేవాలాల్ సేన జిల్లా నాయకులు మూడు రమేష్, బోడ మురళి నాయక్, మండల అధ్యక్షులు గుగులోతు రాజేందర్, రాజు నాయక్, విజేందర్, భూక్య రాజు, మూడు లక్ష్మణ్, రమేష్, బికు, మంజు, తదితరులు తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.

# 65వ ఎస్‌సిఎఫ్‌ఐ మండల స్థాయి క్రీడా ఎంపికలు



**మరిపెడ సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** మరిపెడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు ఆధ్వర్యంలో 65వ ఎస్ జి ఎఫ్ ఐ మరిపెడ మండల స్థాయి లో వివిధ క్రీడల ఎంపికలు, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు రాజకుమారి నిర్వహణలో జరిగాయి. వివిధ పాఠశాలల నుండి ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను జోనల్ స్థాయికి పంపించడం జరిగింది. వారికి జోనల్ స్థాయి క్రీడలు దసరా సెలవుల అనంతరం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ కార్యదర్శి బయగాని రామ్మోహన్, మండలంలోని వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, పలు పాఠశాలలకు చెందినటువంటి క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రవక్త బోధనలు ఐక్యతవైపు నడిపిస్తాయి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** శాంతి, మతసామరస్యానికి నిలయంగా ప్రవక్త బోధనలు మనల్ని ఐక్యతవైపు నడిపిస్తాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి పట్టణంలోని రాజీవ్ నగర్ జామా మసీదు నుండి స్థానిక అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించిన ముస్లింల ర్యాలీలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ముస్లింలతో కలిసి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రవక్త మహమ్మద్ బోధనలు శాంతి, సహనం, మానవతా విలువలకు ప్రతీక అని అన్నారు. ఆయన సందేశాలు మతసామరస్యానికి మార్గదర్శకమన్నారు. మనం సమాజంలో ఐక్యతతో ముందుకు సాగాలంటే, ఆయన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ రోజు మనం మతం అనే పేరుతో విడిపోతున్న సందర్భాల్లో, ప్రవక్త బోధనలు మనల్ని మళ్ళీ ఒక్కటిగా చేసే పునాది కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పిప్పాల రాజేందర్, ముంజాల రవీందర్, తోట రంజిత్, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నుంచి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

- ఎంపీపీఎస్ ఆత్మకూర్ పాఠశాలలో పర్యావరణం పై విద్యార్థులకు అవగాహన సదస్సు



**ఆత్మకూరు, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** ప్లాస్టిక్ నుంచి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని లయన్స్ క్లబ్ ఆత్మకూర్ శాఖ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఎం పీ పీ ఎస్ ఆత్మకూర్ గొల్లవాడ పాఠశాలలో ప్లాస్టిక్ ను వాడడం వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆత్మకూర్ శాఖ ఆధ్వర్యంలో "పర్యావరణం పరిరక్షణ ఎఅందరి బాధ్యత" అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరుకొండ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ నిత్యజీవితంలో ప్లాస్టిక్ వాడడం వల్ల మనుషులు, జంతువులు రోగాల బారిన పడుతున్నారని, ప్లాస్టిక్ వల్ల నీరు కూడా కలుషితం అవుతుందని దానివల్ల రోగాలు తొందరగా వ్యాపిస్తాయని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి కాగితం సంచులు, జనపనారతో చేసిన సంచులు వాడాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యులకు చేతి సంచులు పంపిణీ చేశారు. అనంతరం హనుమకొండ జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు రసాయనాలు వాడని పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండెం రాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ టింగిల్ కార్ సత్యనారాయణ ,లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నాగ బండి శివప్రసాద్, ఉపాధ్యక్షులు పాపాని రవీందర్ , లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు రేవూరి దేవేందర్ రెడ్డి ,కోశాధికారి బాదం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం అంటున్న జాటోత్ శ్రీనివాస్ నాయక్



**పర్వతగిరి సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ అయినా వడ్డే కుమారస్వామి పేరుట ఇల్లు సాంక్షన్ అయినందున ముఖ్యఅతిథిగా వచ్చి ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి ముగ్గు పోసిన పర్వతగిరి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ మరియు వడ్లకొండ గ్రామపంచాయతీ కార్యదర్శి సునీల్ అదేవిధంగా అత్తి కుమారస్వామి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ వల్లందాస్ రంగయ్య కుసం రామ్ చందర్ బాల్లే రాజ గౌడు వడ్లకొండ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పోకల శంకర్ కోదాటి దేవేందర్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ మహమ్మద్ పాషా, జుట్టు కొండ దేవేందర్ కాంగ్రెస్ నాయకులు, వడ్డే రామచందర్, మధ్యబోయిన లింగయ్య, గ్రామ స్తులు అదే విధంగా మహిళలు ఇందిరమ్మ కమిటీ నెంబర్ వల్లందాస్ చిన్న రంగ య్య వడ్లకొండ కాంగ్రెస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం



**కడెం సెప్టెంబర్ 19(జనంసాక్షి):** కడెం మండలంలోని పెత్తర్పుపు మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుడు అల్లాడి స్వామి ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యా యునిగా ఎంపికయ్యాడు. ఈ సందర్భం గా శుక్రవారం రోజున పెత్తర్పుపు పాఠశాలలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అల్లడి స్వామిని స్థానిక పాఠశాల గంగారాం, పంచాయతీ సెక్రటరీ, మాజీ సర్పంచ్ బొడ్డు గంగన్న, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులున్నారు.

# నిరుపేద కుటుంబానికి సరుకులు పంపిణీ



**ఖానాపూర్ సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** రాజీవ్ కాలనీకి చెందిన కిషోర్ సింగ్ ఇటీవల మృతి చెందాడు. కాగా నిరుపేద కుటుంబమైన బాధిత కుటుంబానికి శుక్రవారం భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకుడు పడాల రాజశేఖర్ కూతురు నివేదిత రావు జన్మదినాన్ని పురస్కరించుకొని నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు తోకల బుచ్చన్న యాదవ్, దాదే మల్లయ్య, నాయిని సంతోష్, కొండ సురేష్, అశోక్, పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై దాడులు




**ఖానాపూర్ టౌన్ సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** ఈ రోజు ఖానాపూర్ మండలంలోని సత్తనపల్లి, సేవనాయక్ తండా, ఎల్లాపూర్, కొమ్ముతాండ, బీర్నంది గ్రామాలలో ఎక్సజ్ అధికారులు దాడులు నిర్వహించడం జరిగింది. ఈ దాడులలో ఒక్కరిపై కేసు నమోదు చేసి ఆమె వద్ద నుండి 5 లీటర్ల నాటుసారాయి స్వదినం చేసుకొని 200 లీటర్ల నల్ల బెల్లం పానకం ని ధ్వంసం చేసినట్లు నిర్మల్ ఎక్సజ్ వసంత్ రావు తెలిపారు. తరువాత వివిధ కేసులలో పట్టుబడిన 13 మందిని ఖానాపూర్ తహసీల్దార్ గారి ముందు బైండోవర్ చేయడం జరిగింది. నాటుసారాయి తయారు చేసిన, అమ్మిన, రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడులలో నిర్మల్ ఎక్సజ్ వసంతరావు, సిబ్బంది సాయన్న, రాజేందర్, రవీందర్, కల్పనా పాల్గొన్నారు.

# పదవీ విరమణ సందర్భంగా పాఠశాలకు 25వేల సహాయం అందజేత

**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** పట్టణంలోని జడ్పిహెచ్ఎస్ బాయ్ స్కూల్ నందు పనిచేయుచున్న కె. వసంత ఎస్ ఏతెలుగు పదవి విరమణ చేయనున్న సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయబృందం, విద్యార్థులు జిల్లా పరిషత్ (బాలుర) ఉన్నత పాఠశాల లక్షెట్టిపేట నందు పరవి విరమణ సన్మాన కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. సునంద, కె. వసంత తెలుగు ఉపాధ్యాయులు పాఠశాలకు వారు చేసిన సేవలు, పాఠశాల అభివృద్ధికి వారు సహకరించిన తీరును మర్చిపోలేము అని వారి ప్రసంగంలో వివరించారు..పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉపాధ్యాయురాలు తమ పట్ల చూపిన ప్రేమానురాగాలు, ఆప్యాతను మరచిపోలేమని వారి ప్రసంగంలో వివరించారు..సన్మాన గ్రహీత, ఈ నెలలో పదవి చేయుచున్న సందర్భంగా పాఠశాల మౌలిక వసతులు అభివృద్ధిలో భాగంగా పాఠశాలకు 25000/- విలువచేసే సౌండ్ సిస్టం, సౌండ్ బాక్స్, ఆమ్ప్లిఫైర్ తన గుర్తుగా విరాళంగా అందజేశారు.. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ధన్యవాదాలు తెలియదీస్తూ, వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండా లని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్‌జీఎఫ్ జోనల్ పోటీల్లో విజేతలకు

## బహుమతుల ప్రధానం



**కాళేశ్వరం , సెప్టెంబర్ 20,(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రం లోని ప్రభుత్వ బాలుర పాఠశాల ఆవరణలో గత మూడు రోజులుగా వాలీబాల్, కబడ్డీ మరియు ఖో ఖో పోటీలు నిర్వహించడం జరిగింది. జోనల్ స్థాయి క్రీడల్లో మహదేవపూర్, పలిమెల మహాముత్తారం మండలాల స్టూడెంట్స్ పాల్గొన్నారు. ఈ క్రీడల్లో విజేతలైన క్రీడాకారులకు భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు , పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు దేహదారుడ్యం మరియు మానసిక ఉల్లాసం కలిగిస్తాయని, ఏ వ్యక్తి అయినా తను ఎంచుకున్న రంగంలో రోజూ ఓ గంట ప్రాక్టీస్ చేస్తే తనకు ఏదైనా సాధ్యమవుతుందని క్రీడాకారుల్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమం మండల విద్యాధికారి బి.ప్రకాష్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో బాలుర పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి , బాలికల పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మడక మధు , గ్రీన్ ఉడ్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి , గుడ్ మార్నింగ్ స్కూల్ కరస్పాండెంట్ సూర్యజిత్ , ఎస్.జీ.ఎఫ్ జోనల్ సెక్రటరీ సిరంగి రమేష్, మండల కన్వీనర్ కార్తీక్ మరియు మండల వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# జోనల్ స్థాయి క్రీడాల్లో విజేతలైన క్రీడాకారులకు

## బహుమతుల ప్రధానం



**మహదేవపూర్ సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** గత మూడు రోజులనుండి మహదేవపూర్ బాలుర పాఠశాల ఆవరణలో వాలీబాల్ కబడ్డీ కోకో పాటల పోటీలు నిర్వహించడం జరిగిందని జోనల్ స్థాయి క్రీడాల్లో మహదేవపూర్. పలిమెల. మహా ముత్తారం .మండలాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. ఎస్ జి ఎఫ్ జోనల్ స్థాయి పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులకు మండల విద్యాధికారి బి ప్రకాష్ బాబు అధ్యక్షతన. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు. పి ఎసియస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి. చేతుల మీద బహుమతులు అందజేశారని బాలుర పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి బాలికల పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మడక మధు. అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్లు మాట్లాడుతూ. క్రీడాకారులు క్రీడారంగములో తను ఎంచుకున్న రంగంలో రోజు ఓ గంట ప్రాక్టీస్ చేస్తే తనకు ఏదైనా సాధ్యమవుతుందని క్రీడాకారులు క్రీడల్లో పాల్గొంటే దేహదారుఢ్యం మానసిక ఉల్లాసం కలిగిస్తాయని ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారు లు జిల్లా స్థాయిలో పాల్గొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఓడి స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి గుడ్ మార్నింగ్ స్కూల్ కరస్పాండెంట్. సూర్యజిత్. జోనల్ సెక్రెటరీ సిరంజి రమేష్ మండల కన్వీనర్ కార్తీక్. మూడు మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పిఈటిలు క్రీడాకారులుపాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యార్థం బస్సులను అదనంగా పెంచాలి

## – ఏ వై ఎస్ రాష్ట్ర నాయకులు మల్లయ్య

**చిట్యాల సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** ప్రజల సౌకర్యార్థం జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి జమ్మికుంట వరకు అదనంగా బస్సులను పెంచాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య కోరారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రం లో మల్లయ్య ఆర్టీసీ డిపో డి ఎం దయాలింగ్ లో భాగంగా డిఎం ను ఫోన్లో మాట్లాడినట్లు తెలిపారు . అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ చిట్యాల మీదుగా జమ్మికుంటకు ఒకే బస్సు వల్ల ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రేగొండ వయా చల్లగరిగ, చిట్యాల నుండి జమ్మికుంట వరకు పెంచాలని కోరగా దానికి స్పందించి డిఎం పెంచుతామని హామీ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.

# ఫోర్జరీ పత్రాలు సృష్టించి భూమిని ఆక్రమించుకున్న వ్యక్తుల అరెస్ట్

**శాయంపేట,సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** శాయంపేట మండలం లోని కొప్పుల గ్రామశివారులోని అడిదల మల్లారెడ్డి కి వారసత్వంగా సంక్రమించిన భూమిలోనుండి 14 గుంటల భూమిని తప్పుడు పత్రాలు సృష్టించి ఆక్రమించుకున్న కొప్పుల గ్రామస్తుడు అయిన దేవు ఉప్పలయ్య కుమారులు అయిన దేవు వెంకటయ్య, దేవు సాంబయ్య, దేవు రాజయ్య అనువారిని శుక్రవారం రోజు శాయంపేట ఎస్సై పరమేశ్వర్ అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు.

## దసరా కానుకగా మహిళలకు చీరెలు అందజేత



**కాటారం సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** మండలంలోని గంగారం గ్రామంలో నీలాల మల్లమ్మ స్మారకర్థం చీరెలు పంపిణీ చేశారు. పోచమ్మ వాడకు చెందిన 25 మంది మహిళలకు దసరా కానుకగా మాజీ వార్డు సభ్యురాలు నీలాల వసంత నరేష్ ఆధ్వర్యంలో చీరెలు అందజేశారు. రాబోయే కాలంలో మరిన్నీ సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో గంగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నీలాల రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కనకం రాకేష్, నాయకులు కనకం రాకేష్, శనిగరం రవి, తోటపల్లి లక్ష్మణ్ లు పాల్గొన్నారు.

## బ్యాంకుల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలి



**పాలకుర్తి, సెప్టెంబర్ 19(జనంసాక్షి):** బ్యాంకులలో భద్రతా ప్రమాణాలు పాటించేలా ఆందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పాలకుర్తి సీఐ జానకిరాంరెడ్డి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్బీఐ. పంజాబ్ నేషనల్ బ్యాంకు, టీజీబీ, డీసీసీబీలను సందర్శించి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా సీఐ జానకిరామ్ రెడ్డి మాట్లాడుతూ బ్యాంకులలో సీసీ కెమెరాలు, అలారం సిస్టం. తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. బ్యాంకుల రక్షణకు సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వీటిపై బ్యాంకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి బ్యాంకుల సెక్యూరిటీ కోసం అందుకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయన వెంట ఎస్సై పవన్ కుమార్ ఉన్నారు.

# ముందస్తు బతుకమ్మ వేడుకలు

**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** కలం స్నేహం అనుబంధ సంస్థలు వ్యవస్థాపకులు గోపాల్ ఆచార్యఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కార్యవర్గం ఉపాధ్యక్షులు ఓజ్జల రమాదేవి అధ్యక్షతన కార్యవర్గ సభ్యులు కలిసి తేదీ స్థానిక శిశుమందిర్ స్కూల్ లక్షెట్టిపేట లో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారుచేసిన పిల్లలందరికీ బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమానికి పాఠశాల కార్యదర్శి చింతా అశోక్ కుమార్ హాజర య్యారుమరియు పాఠశాల ప్రధానాచార్యులు, ఆచార్యులు, విద్యార్థులు పోషకులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# అటవీ,గిరిజన ప్రాంతాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

• జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




**నిర్మల్ రూరల్,సెప్టెంబర్19 (జనంసాక్షి):** జిల్లాలోని అటవీ,గిరిజన ప్రాంతాల పరిధిలోని అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ ప్రాంతాల అభివృద్ధి,మౌలిక వసతుల కల్పన అంశాలపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్,రహదారులు,భవనాల శాఖల ద్వారా మంజూరైన పనులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే చేపట్టిన పనుల పురోగతిని,అటవీ అనుమతుల మంజూరు స్థితిని వివరంగా అధికారుల వద్ద నుండి తెలుసుకున్నారు. అటవీ ప్రాంతాల్లో ప్రాజెక్టులు అమలు చేయడంలో ఎదురవుతున్న సమస్యలను అధిగమించేందుకు సమన్వయం అవసరమని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా రెవెన్యూ,అటవీ శాఖలు కలిసి జాయింట్ సర్వే చేపట్టి,భూవివాదాలు లేకుండా పనులను పూర్తి చేయాలని సూచించారు. అలాగే స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ సర్వే,రెవెన్యూ,అటవీ శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో సర్వే చేపట్టాలని, అభివృద్ధి పనుల పర్యవేక్షణ వంటి అంశాలపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ)కిషోర్ కుమార్,డిఎఫ్ఓ నాగినిబాను,బైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి,ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, అటవీ,రెవెన్యూ శాఖల అధికారులు,సిబ్బంది, పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**ఖానాపూర్ సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** మండలంలో నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ విద్యార్థుల నైపుణ్యతను పెంపొందించేందుకు ఉత్సాహంగా కృషి చేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజానికి విద్యార్థులు ఆదర్శంగా నిలవాలంటే ఉపాధ్యాయులదే కీలకపాత్ర అని వక్తలు మాట్లాడారు. మండలంలోని 18 పాఠశాలలకు చెందిన వివిధ విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల విద్యాధికారి సంధ్యారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఒ శ్రీనివాస్, ఎంపీడీవో రత్నాకర్ రావు, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ లతోపాటు పలువు ఉపాధ్యాయులు, సన్మాన గ్రహీతలు పాల్గొన్నారు.

## నాటు సారా అమ్మిన తయారుచేసిన చర్యలు తప్పవు



**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** నాటు సారా అమ్మిన తయారు చేసిన, అమ్మిన చట్టపరమైన చర్యలు తప్పవని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్. సమ్మయ్య తెలిపారు.. గత నవంబర్ 2024 నుండి ఇప్పటి వరకు లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేకంగా నిర్వహించిన ఐడి రైడ్స్‌లో మొత్తం 152 ఐడి కేసులు (నాటు సారా) నమోదు చేయబడ్డాయి. ఈ సందర్భంగా 145 మందిని పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకున్నారు..అదేవిధంగా 111 మందిని తహసీల్దార్ ఎదుట గుడ్ బిహేవియర్ కోసం బైండోవర్ చేశారు. అందులో 4 బైండోవర్ ఉల్లంఘన కేసులు నమోదయ్యాయి. వాటిపై మొత్తం రూ. 1,70,000 జరిమానా విధించబడింది. ఒకరికి 3 నెలల జైలు శిక్ష విధిం చడం జరిగింది, అదనంగా నాటుసారా రవాణా చేస్తున్న 8 వాహనాలు స్వాధీ నం చేయబడాయి..ఇంకా, ఈ నాటుసారాయిని అరికట్టేందుకు సెప్టెంబర్ 30 ప్రత్యేక ఐడి రైడ్స్ కొనసాగించబడతాయి. అదే విధంగా ఎవరయిన నాటుసార తయారుచేసిన ,అమ్మిన చట్ట పరమయిన కఠిన చర్యలు తీసుకోబడతాయి..

# నిధులు తెచ్చే దమ్ము లేక ప్రజలను శిలాఫలకలు వేసి ఏమార్చుతున్నావ్



మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి

శాయంపేట, సెప్టెంబర్ 19 (జనం సాక్షి)శాయంపేట మండలంలో శుక్రవారం రోజున మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పర్యటించి మాట్లాడుతూ.. మండలంలోని, కొప్పుల గ్రామంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఒప్పించి కొప్పుల గ్రామం నుండి పరకాల నేషనల్ హైవే మధ్యన చలివాగు పై బ్రిడ్జి నిర్మాణం కొరకు ఎస్ టి ఎస్ డి ఎఫ్2023-24 నుండి రూ.574 లక్షలు మరియు కొప్పుల గ్రామం నుండి పరకాల వరకు బిటీ రోడ్డు నిర్మాణం కొరకు రూ.585 లక్షలు మంజూరు చేయించి, టెండర్లు పిలిచి, పనులు ప్రారంభించడం జరిగింది.జరుగుతున్న పనులను ఆపివేసిన ప్రస్తుత ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నిస్సిగ్గుగా నేను నిధులు తెచ్చిన అంటూ మేము వేసిన శిలాఫలకాల పక్కనే శిలాఫలకాలు వేసి ప్రజలను ఏమార్చే ప్రయత్నం చేయడం ఏంటని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఎద్దేవా చేశారు. గండ్ర వెంకటరమణారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు హుస్సేన్ పల్లి నుండి మైలారం వరకు వయా పెద్ద చెరువు కట్ట మీదుగా కోటి అరవై లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసి, పనులు ప్రారంభించడం జరిగింది అన్నారు.కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇష్టరాజ్యంగా పనులు చేస్తున్నారు.కాంగ్రెస్ నాయకుల వ్యవసాయ భూమి ఉందని రోడ్డు పక్కన ఉన్న చెరువుని ఆక్రమిస్తూ రోడ్డు వేస్తున్నారు.కాంగ్రెస్ నాయకులకు సహకరించని అధికారులను ట్రాన్స్ఫర్ చేయిస్తూ వారిపై కక్ష్య సాధింపు చర్యలు చేస్తున్నారు.అదే విధంగా ఎస్సిలకి సంబంధించిన స్మశాన వాటికను కూడా ఆక్రమించుకున్నారు అన్నారు.అంటే అధికార పార్టీ నాయకులు ఏదీ చేసిన మాఫ్ అనే ధోరణి నడుస్తుంది అన్నారు.కావున ఇరిగేషన్ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెరువును ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెతుకుతిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, వంగాల నారాయణరెడ్డి, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, గడిపే విజయ్, అరికిల్ల ప్రసాద్, ధైనం పెళ్లి సుమన్, గజ్జెలరాజు, సోషల్ మీడియా మండల కన్వీనర్ దాసి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు గణితం, ఏఐ పుస్తకాలు పంపిణీ



ఏటూరునాగారం,సెప్టెంబర్ 19(జనం సాక్షి)డిఎన్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో ఏటూరునాగారం మండలం జెడ్పీహెచ్ఎస్ రామన్నగూడెం పాఠశాల లో గణితం మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి కొయ్యడ మల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి డిఎన్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు దొడ్డ ప్రతాపరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దొడ్డ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు ప్రాథమిక గణితం లోని క్లిష్టమైన అంశాలను సులభంగా అర్థం చేసుకోవడానికి, వారిలో కనీస సామర్థ్యాలను పెంపొందించడానికి వీలుగా ప్రత్యేకంగా రూపొందించిన వర్క్బుక్స్ను పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గురించి విలువైన సమాచారాన్ని పొందుపరిచిన పుస్తకాలను కూడా విద్యార్థులకు అందించామన్నారు. విద్యతోనే పేదరికాన్ని జయించవచ్చని, సమాజాన్ని మార్చవచ్చని ఆయన ఉద్ఘాటించారు. చదువులో ముందున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు తమ ట్రస్ట్ అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా, ఇటీవల హైదరాబాద్ లోని ఎస్సీఈఆర్టీ తెలంగాణ లో జరిగిన సైన్స్ సెమినార్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి ముక్కెర యశ్వంత్ కు ప్రతాపరెడ్డి రూ 1,116 నగదు బహుమతిని అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ అనంతరం ప్రశాంత జీవితం గడపాలి

## ఎంఈఓ ఉప్పలయ్య సేవలు మరువలేనివి
## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహావిష్కరణ



గణపురం, సెప్టెంబర్ 19 (జనం సాక్షి): పదవి విరమణ అనంతరం ప్రశాంత జీవితం గడపాలని ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య గౌడ్ సేవలు మరువలేనివని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం గణపురం ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య గౌడ్ పదవి విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందుతున్న ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య రాజలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో పాఠశాల కాంప్లెక్స్ ఆవరణలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సన్మానోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా ప్రధానోపాధ్యాయులుగా ఎంఈఓ గా 39 సంవత్సరాలు సేవలందించడం గొప్ప విషయమన్నారు. తన ఉద్యోగ ప్రస్థానంలో విద్యార్థులను గొప్పగా తీర్చిదిద్దిన ఘనత ఉప్పలయ్యకు దక్కుతుందన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబంతో ప్రశాంత జీవితం గడపాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అనంతరం ఎంఈఓ దంపతులను ఘనంగా సన్మానించారు. పదవి విరమణ సందర్భంగా వివిధ పాఠశాలలకు ఈ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు రేగూరి సుఖాకర్ రెడ్డి గణపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ కుమార్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్ జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బోనాల రాజమౌళి మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 69వ మండల స్థాయి ఎస్‌జిఎఫ్ఐ సెలెక్షన్స్



శాయంపేట, సెప్టెంబర్ 19 (జనం సాక్షి)శాయంపేట మండలం లోని జడ్పీహెచ్ఎస్ బాయ్స్ హైస్కూల్లో 69వ మండల స్థాయి ఎస్ జి ఎఫ్ ఐ సెలెక్షన్స్ జరిగాయని ఎంఈఓ గడ్డం బిక్షపతి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో ఫణి చంద్ర హాజరై మాట్లాడుతూ ఆటలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని, శారీరకంగా మానసికంగా దృఢంగా మారుతారని, ఎస్ జి ఎఫ్ ఐ సర్టిఫికేట్ మీ పై చదువులకు బాగా ఉపయోగపడుతుందని విద్యార్థులకు తెలిపారు. అనంతరం కోకో, కబడ్డీ, వాలీబాల్ అండర్ 17 అండర్ 14 విభాగం లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జనార్దన్ ,టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు బాసిరి రాజి బాపు రావు , ఎం జె పి ప్రిన్సిపల్ రేవతి , గర్ల్స్ హై స్కూల్ ఇన్చార్జ్ హెడ్మాస్టర్ శేఖర్ బాబు , ఎస్ జి ఎఫ్ ఐ మండల కార్యదర్శి రాము , గీత, తరంగిణి, జ్యోతి, సతీష్, రజినీకాంత్, పాల్గొన్నారు

# గ్రేయిన్ మార్కెట్ ఉన్నత పాఠశాలలో హిందీ దివస్ వేడుకలు



వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 19 (జనం సాక్షి) వరంగల్ నగరంలోని ప్రభుత్వ గ్రేన్ మార్కెట్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయురాలు కే . అనిత అధ్వర్యంలో హిందీ - దివాస్, ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది,పిల్లలు డ్యాన్స్,పద్యాలు,ప్రసంగం,నాటకాలు ప్రదర్శించారుసుమారు 50 మంది విద్యార్థులు ఈ ప్రోగ్రామ్ లో పాల్గొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రేయన్ మార్కెట్ స్కూల్ వర్ బ్యాక్ కంపెనీ వారు "సుమారు70 వేలు' విలువ చేస ఆక్వా గార్డ్ వాటర్ ప్యూరిఫైయర్ 50 లీటర్లు సామర్థ్యం గాలా జరిగింది కంపెనీ అధికారి ఎండీ సిరాజ్ మరియు బృందం అహ్మద్ పాషా ప్రోద్బలంతో స్కూల్ ను విజిట్ చేసి పిల్లలు పరిశుద్ధమైన నీరు తాగి ఆరోగ్యం బాగా చూసుకొని,బాగా చదవాలని సూచించారు,, ప్రధానోపాధ్యాయురాలుకె. అనిత, ప్రాథమిక ప్రధానోపాధ్యాయురాలు జీ,అహల్యా మేడమ్ మరియు టీచర్స్ , వేణు గోపాలచారి,రమేష్ సర్, సృజన మేడమ్, మనోహర్ రెడ్డి సర్ మరియు ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని "హిందీ దివస్ కార్యక్రమాన్ని సక్సెస్ చేసినందుకు పాషా అందరికి కృతజ్ఞతలు తెలిపాడు .విద్యార్థులకి స్వీట్లు పంపిని చేయడం జరిగింది,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు ప్రాథమిక ప్రధానోపాధ్యాయురాలు విద్యార్థులు ను అభినందించారు..

# జెండా వెంకటాపూర్ గ్రామంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం

లక్షెట్టిపేట, సెప్టెంబర్ 19 జనం సాక్షిలక్షెట్టిపేట మండలం లోని జెండా వెంకటాపూర్ గ్రామంలో శుక్రవారం నాడు టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించినట్లు వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు.ఈ వైద్య శిబిరం లో 120 మందికి స్క్రీనింగ్ చేశామని అందులోనుండి 40 మందినిలక్షెట్టిపేట సివిల్ ఆసుపత్రికి 102 వాహనాల్లో తీసుకెళ్ళి ఎక్స్ రే మరో 30 మందికి తెమడ పరీక్షలు అలాగే 50 మందికి సాధారణ పరీక్షలతో పాటు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి వారికి మందులను అంజేయడం జరిగిందని అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం మరియు క్షయ వ్యాధిపై ప్రజలకు ఉన్న అపోహలపై ఈ వైద్య శిబిరం లో అవగాహన కల్పించినట్లు డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు.ప్రజలందరిని ఈ వైద్య శిబిరాలకు వచ్చి పరీక్షలు నిర్వహించుకుని టీబీ ఎలిమినేషన్ కు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో టీబీ సూపర్ వైజర్ సురేష్ ,వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్ వైజర్ శోభ, ఎంఎల్ హెచ్ పీ రజిత , హెల్త్ అసిస్టెంట్ గఫూర్, ఐసీటీసీ కౌన్సిలర్ ఆంజనేయులు , ఏఎన్ఎంలు వసంత , రమ ,అంగన్ వాడి కార్యకర్త తిరుమల మరియు ఆశావర్కర్స్ విజయలక్ష్మి , పుష్పలత , సత్యవతి , గురులక్ష్మి తదితరులు పాల్గొన్నారు



# దెబ్బతిన్న రహదారులపై అత్యవసర మరమ్మతులు

- **జిల్లా కలెక్టర్ ఆదేశాలు**

**నిర్మల్ రూరల్, సెప్టెంబర్19 (జనం సాక్షి) :** జిల్లాలో ఇటీవలి కురిసిన భారీ వర్షాల కారణంగా పంచాయతీరాజ్,ఆర్అండ్ బీ శాఖ పరిధిలోని రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అనేక గ్రామీణ ప్రాంతాలు మండల కేంద్రాలకు,జిల్లా కేంద్రానికి కలిసే రహదారులు గుంతలు పడటంతో,రవాణా అంతరాయం ఏర్పడింది.ప్రజలు రోజువారీ ప్రయాణంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ దృష్టికి వచ్చిన వెంటనే,సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష జరిపి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంజనీరింగ్ బృందాలు ఇప్పటికే నష్టపరిహారం అంచనాలు వేసి, అత్యవసర మరమ్మత్తు పనులు ప్రారంభించారు. రహదారులపై వర్షాల వల్ల ఏర్పడిన గుంతలను పూడ్చి,నీటి నిల్వలను తొలగించి,వాహన రాకపోకలు సురక్షితంగా సాగేందుకు తాత్కాలిక మరమ్మత్తులు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి మాండల,జిల్లా కేంద్రాలకు



కలిపే ప్రధాన రహదారులకు ప్రాధాన్యం ఇచ్చి మరమ్మత్తు పనులు వేగవంతం చేస్తున్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజలకు రవాణా ఇబ్బందులు కలగకుండా వెంటనే చర్యలు తీసుకున్నామని, జిల్లాలో రహదారి సౌకర్యాల పునరుద్ధరణ చర్యలలో భాగంగా పలు మార్గాలలో తాత్కాలిక మరమ్మతు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.నర్సాపూర్'జి' కుస్లీ రోడ్ పై తాత్కాలిక పునరుద్ధరణ పనులు ? జరుగుతున్నాయన్నారు.అదేవిధంగా కడెం మండల పరిధిలో అల్లంపల్లి రోడ్డు రహదారి పునరుద్ధరణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

తానూర్ మండలంలోని తానూర్ నుండి ముగ్గీ రహదారి పై వరదల నష్టానికి తాత్కాలిక పునరుద్ధరణ పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు.సంబంధిత శాఖల అధికారులు పనులను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో రహదారులు శాశ్వతంగా ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని,అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఇకపై వర్షాల ప్రభావంతో రహదారులు దెబ్బతిన్న చోట్ల వెంటనే స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ముఖ్యమైన రహదారులకు శాశ్వత రోడ్డు రిపేర్ ప్రణాళికలు సిద్ధం చేయడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నాణ్యతపై తనిఖీలు,మాన్సూన్ సీజన్‌కు ముందే రహదారుల పరిస్థితి సమీక్షించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.జిల్లా ప్రజల రవాణా సమస్యలు తొలగించడమే లక్ష్యమని,రోడ్ల మరమ్మత్తు పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

వేయించాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టడానికి ప్రభుత్వ యంత్రాంగం పటిష్ఠ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఇసుక రవాణా ఈ నెల 24 నుండి ఇసుక రవాణా కు కూపన్లు అందిస్తామన్నారు. అక్రమ ఇసుక రవాణాను, ఇసుక డంపులపై కచ్చితంగా కేసులు నమోదు చేయాలని అన్నారు. పంచాయతీ సెక్రెటరీలు గ్రామ స్థాయిలో, మండల స్థాయిలో ఎంపిడిఓలకు బాధ్యత అప్పగిస్తామని తెలిపారు. ఉదయం 6 నుండి సాయంత్రం 6 గంటలకు వరకు ఉచిత రవాణా కు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. రెవిన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, రవాణా శాఖల అధికారులతో టాస్క్ ఫోర్స్ టీం ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రామంలో ఇసుక అక్రమ రవాణా చేపడితే కట్టిన చర్యలు తీసుకుంటామని అవగాహనకు దండోరా వేయాలని అన్నారు. ఇసుక డంపులను జిల్లా కలెక్టర్ సమక్షంలో వేలం జరగాలని ఆయన సూచించారు. యూరియా అక్రమంగా రవాణా జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వ్యవసాయ అధికారిపై ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మైనింగ్ ఎడి జయరాజ్, తహశీల్దార్లు, ఎంపిడిఓలు పాల్గొన్నారు.



## సదయ్యు మృతదేహానికి నివాళి

**ఆత్మకూరు/ దామెర, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** పసరగొండ గ్రామానికి చెందిన మంద సదయ్య గురువారం అనారోగ్యంతో మృతిచెందిన సందర్భంగా, వారి పార్థివ దేహానికి పూలమాల అర్పించి నివాళులర్పించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.అలాగే ఓబీసీ మోర్చా మాజీ మండల అధ్యక్షులు నాగుల సదయ్య మామ కీసర సమ్మయ్య ఇటీవల మృతిచెందిన నేపథ్యంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్ రెడ్డి, మండల కార్యదర్శి కొట్టే రాజు, పసరగొండ మాజీ సర్పంచ్ మంద రమేష్, గంకిడి బుచ్చిరెడ్డి, బూత్ అధ్యక్షులు మంద మనోజ్ కుమార్, పోలు రాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాకు అధికారుల వత్తాసు

- **ఎమ్మెల్యేను,ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్న దళారులు**
- **మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్**

**టేకుమట్ల సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** టేకుమట్ల మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇతర ప్రాంతాలకు అక్రమ రవాణా చేస్తున్నారని, 10 ట్రిప్పులకు అనుమతి తీసుకుని వందల ట్రిప్పులు కొడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఆంక్షలు లేవన్నప్పుడు పర్మిషన్లు ఎందుకు? అక్రమ కేసులు ఎందుకు? అని ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకే లబ్ధి చేకూరాలని, ప్రకృతి సంపాదన హరిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణా అరికట్టాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.



టేకుమట్ల మండలంలో అక్రమ ఇసుక నియంత్రించాలని నిజమైన లబ్ధిదారులకే ఇసుక అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో.వైనాల రవీందర్,బండ శ్రీకాంత్, నాంపల్లి వీరేశం పెరుమాండ్ల క్రాంతి, కోరే చందు, దొంతుల శ్రీనివాస్, అల్లం ఓదెలు, గజ్జి రమేష్ వెంకటేశ్వర్లు, వైనాల యశ్వంత్ కొలుగూరి అనిల్, నానవేని రాజు నునేటి రమేష్ బొల్లేపెల్లి శ్రీకాంత్ అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాటికొండలో పాపన్న ఏలిన కోటను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి

- **మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి**
- **మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసిన సుధీర్ రెడ్డి**

**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** మండలంలోని తాటికొండ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న జన్మించిన కోట గోడలను పరిరక్షించి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చల్ల ఉమా సుధీర్ రెడ్డి అన్నారు.తాటికొండ గ్రామ మాజీ సర్పంచ్ చల్లా ఉమా సుధీర్ రెడ్డి, స్టేషన్ఘన్పూర్ మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి శుక్రవారం తెలంగాణరాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుని హైదరాబాదులో గల రవీంద్రభారతిలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాటికొండ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న నిర్మించిన గడి గోడలు,బురుజులు శిథిల వ్యవ స్థకు



గురైనవని వివరించి,ఖిలాగుట్ట పైకి మెట్లు వేయిం చి, వల్లభ రాయి చెరువు నుండి మల్లన్న గండి వరకు దాన్ని ఒక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కమిషన్ మెంబర్ ఎం భవాని రెడ్డి,చల్లా ఇంద్ర జిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల వేతనాలు ఇప్పించేందుకు కృషి

- **ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు**



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 19 (జనం సాక్షి) :** మున్సిపల్ కార్మికుల వేతనాలు ఇప్పిం చేందుకు తనవంతు కృషి చేస్తున్నట్లు సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు అన్నారు. శుక్రవారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మున్సిపల్ కార్మికులు గత ఐదు రోజులుగా చేస్తున్న సమ్మెకు ఎమ్మెల్యే సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల కు కనీసం వేతనాలు ఇవ్వలేని దుస్థితిలో ఉందని విమర్శించారు. నాలుగు నెలలుగా వేతనాలు రాకుంటే వారు ఎలా మనుగడ సాధిస్తారని ప్రశ్నించారు. గడచిన 22 నెలల కాంగ్రెస్ ప్రజా పాలనలో కాగజ్ నగర్ మున్సిపాలిటీకి కనీసం 22 రూపాయలు మంజూరు కాలేదని అన్నారు. అభివృద్ధి పనులకు నిధుల మంజూరు చేయకుండా, కార్మికులకు కనీసం వేతనాలు ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉంటే.. ఇక పరిస్థితి ఏంటని వాపోయారు. జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు వేతనాలు ఇప్పిస్తామని లేఖలు రాయడం సరిపోదని, తాను కూడా ప్రభుత్వానికి లేఖలు రాస్తానని అన్నారు. రెండు రోజుల్లో మున్సిపల్ శాఖ కమిషనర్ను కలిసి కార్మికులకు వేతనాలు ఇప్పించల కృచేస్తున్న ట్లు ఎమ్మెల్యే హరీష్ బాబు కార్మికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నియోజకవర్గ నాయకులు ఆనంద్ కుమార్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## మూలమలుపు ప్రమాదకరం



**భీమదేవరపల్లి, సెప్టెం బర్ 19 (జనంసాక్షి):** భీమ దేవరపల్లి మండలంలోని విశ్వనాథ్ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న మూల మలుపు ప్రమాదకరంగా మారింది. రహదారి ఇరువైపులా పెరిగిన చెట్లు మలుపును పూర్తిగా కప్పేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మలుపు వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించకపోవడంతో ఎప్పుడైనా ఘోర ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు చిన్నపాటి ప్రమాదాలు జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. రోడ్డు భద్రత కోసం చెట్లను తక్షణమే తొలగించి, మలుపు వద్ద సిగ్నల్ బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు సంబంధిత అధికారులను ప్రయాణికులు స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# మోకుదెబ్బ నాయకుల అరెస్ట్ అప్రజాస్వామికం

- **రాష్ట్ర మోకు దెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్**



**ఆత్మకూరు, సెప్టెంబర్ 19 (జనం సాక్షి):** నిజామాబాదు జిల్లా తాళ్లరాంపూర్ లో గౌడ కులస్థులపై దాడి చేసిన వీడీసీ సభ్యుల ఇండ్లు ముట్టడికి గౌడ సంఘాల పిలుపు మేరకు బయలుదేరుతున్న మోకుదెబ్బ నాయకులను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు.ముందస్తుగా నిర్మల్ పట్టణంలోని దివ్యానగర్ లో ఉన్న మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ ను నిర్మల్ పోలీస్ లు అరెస్ట్ చేసి తీసుకెళ్లడం దారుణమన్నారు.గౌడ జాతి బిడ్డల రక్షణకై పోరాటం చేస్తున్న గౌడ సేన జాతీయ నాయకులను, తెలంగాణ నాయకులను ఆంధ్రప్రదేశ్ నుండి వస్తున్న నాయకులను ఎక్కడకు అక్కడ చట్టాన్ని ఉపయోగించి అణగ ద్రొక్కాలని చూడటం సరికాదన్నారు.తాళ్లరాంపూర్ లో 40 గౌడ కుటుంబాలను రామాలయం లోకి రాకుండా అడ్డుకొని గ్రామం నుండి వెలి వేసినప్పుడు ఈ పోలీసులు ఎందుకు చట్ట ప్రకారం చర్యలు తీసుకో లేదన్నారు.గౌడ కులస్థుల వృత్తి కి ఆధారమైన ఈత వనంలోని చెట్లను తగలబెట్టి వృత్తి పై దెబ్బకొట్టే విదంగా చేస్తే వారిని అరెస్ట్ చేయడం చేతకాని చట్టం గౌడ జాతికి రక్షణ కోసం నడుంబిగించిన గౌడ సంఘాల నాయకులను అరెస్ట్ చేయడం అంటే గౌడ జాతిని అణగద్రొక్కడా మేనాన్నారు.ఈత చెట్లు నరికి నందుకు గీత కార్మికులు కేసు పెడితే అరెస్ట్ కోసం వెళ్లిన ఎక్సైజ్ పోలీసులతో పాటు గౌడ కులస్తుల పై దాడి చేసిన వీడీసీ వారిని అరెస్ట్ చేయని చట్టం ఇప్పుడు జాతి ఆస్తిత్వం కోసం పోరాడుతున్న నాయకులను పోలీస్ స్టేషన్ కు తరలించడం ఎంత వరకు సభన్నారు.గౌడ జాతి రక్షణ కోసం నిరంతరం పోరాడే నాయకులకు అండగా నిలవాలని,పాపన్న మహారాజ్ వారసులం అని నిరూపించు కోవాలన్నారు.ఎన్ని అరెస్ట్ లు చేసినా నిజామాబాదు తాళ్లరాంపూర్ వీడీసీల ఇండ్లను ముట్టడించి, గీత కార్మికులకు అండగా నిలువాళన్నారు.

# విజయవంతంగా ముగిసిన పోషణ మాసం ఫోటో ఎగ్జిబిషన్

- 3 రోజుల పాటు పోషకాహారం పై అవగాహన
- ఉత్సాహంగా పాల్గొన్న వివిధ విభాగాల అధికారులు సిబ్బంది
- హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపిన నిర్వాహకులు

**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 19(జనంసాక్షి) :** పోషణ మాసాన్ని పురస్కరించుకొని కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో స్థానిక గిరిజన భవన్ లో 3 రోజుల పాటు నిర్వహించిన ఫోటో ఎగ్జిబిషన్ విజయవంతంగా ముగిసినట్లు కార్యక్రమ నిర్వాహకులు శ్రీధర్ సూరునేని ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా కలెక్టర్ దివాకర టిఎస్ సమక్షంలో 17వ తేదీన ప్రారంభమైన ఫోటో ఎగ్జిబిషన్ లో భాగంగా పోషకాహారం విశిష్టతను తెలిపే ప్రత్యేక ఫోమ్ బోర్డ్ ప్రదర్శన తో పాటుగా సెల్ఫీ బూత్, 360కి కెమెరా సెల్ఫీ విచ్చేసిన వారిని ఆకట్టుకున్నాయని ఆయన పేర్కొన్నారు. మంత్రి సీతక్క స్వయంగా 360కి వీడియో సెల్ఫీ తీసుకోవడంతో పాటుగా వినూత్నంగా ఏర్పాటు చేశారని నిర్వాహకులు శ్రీధర్ సూరునేని అభినందించారు. పోషకాహారం పై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా మొలకెత్తిన విత్తనాలు (స్ప్రౌట్స్) రాగి జావా ను పేపర్ ప్లేట్లలో, పేపర్ గ్లాసులలో అందించడం వినూత్నమైన నిర్ణయమని ప్రశంసించారు. సామూహిక అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు సైతం ఈ సందర్భంగా చేపట్టారు. 3రోజుల పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు, ప్రజలు అందించిన సహాయ సహకారాల వల్ల కార్యక్రమం విజయవంతంగా ముగిసినట్లు పేర్కొంటూ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.



## మాకు యూరియా బస్తాలు కావాలి

- కలెక్టర్ గారు స్పందించండి
- ఇంచెంచెర్వుపల్లి గ్రామ రైతులు

**ములుగు/వెంకటాపూర్, సెప్టెంబర్19( జనం సాక్షి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం ఇంచెంచెర్వుపల్లి గ్రామ రైతులందరూ నర్సాపూర్ సొసైటీకి యూరియా బస్తాల కోసం సుమారుగా 150 మంది రైతులు ములుగు జిల్లాను దాటుకొని తెల్లవారు జామున 3 గంటలకు 20 కిలోమీటర్లు ప్రయాణించి ప్రమాదాలకు గురై క్యూలైన్లో నిలవడం జరుగుతుంది.రైతులు ఇంత దూరం నుండి రావడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు.గ్రామంలో 1500 ఎకరాలలో పంట సాగు చేస్తుంటే గ్రామానికి 100 బస్తాలు ఎలా సరిపోతాయి.కావున ములుగు జిల్లా కలెక్టర్ వ్యవసాయశాఖ అధికారులు వెంటనే స్పందించి ఇంచెంచెర్వుపల్లి గ్రామరైతులకు యూరియా బస్తాలు అదే గ్రామంలో ఇవ్వవలసిందిగా కోరుచున్నారు.

## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్



**శాయంపేట ,సెప్టెంబర్ 19 ( జనం సాక్షి) :** శాయంపేట మండలం నూతన తాసిల్దారుగా ప్రవీణ్ కుమార్ శుక్రవారం రోజున బాధ్యతలను స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మార్వో కి డిప్యూటీ తాసిల్దార్ ప్రభావతి ,ఆర్ఐలు, జిపిఓలు, కార్యాలయ సిబ్బంది బొకేతో స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కల్లుగీత కార్మిక సంఘం నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం తగదు

- తాళ్లరాంపూర్లో కల్లు గీతకార్మికులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి
- కెజికేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్




**ములుగు, సెప్టెంబర్19(జనం సాక్షి):** ములుగు జిల్లా కేంద్రం నిజామాబాద్ జిల్లా తాళ్లరాంపూర్లో కల్లుగీత కార్మికులపై అక్రమంగా దాడి చేసిన వీడిసి,అగ్రవర్ణ పెత్తందారులపై కఠిన చర్యలు తీసుకొని కల్లు గీత కార్మికులకు రక్షణ కల్పించాలని కల్లుగీత కార్మిక సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం రోజున ములుగు జిల్లా వ్యాప్తంగా కల్లు గీత కార్మిక సంఘం నాయకులను ముందస్తు అరెస్టు చేయడాన్ని కెజికేఎస్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు.తాళ్ల రాంపూర్ లో గీత కార్మికుల పైన దాడి చేసిన వారిని వదిలిపెట్టి గీత కార్మికులను పోలీసుల అదుపులోకి తీసుకోవడం సమంజసం కాదన్నారు.గతంలో జరిగిన పరిణామాల దృష్టిలో పెట్టుకొని గీత కార్మికుల పైన దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు.నిజామాబాద్ జిల్లా తాళ్లరాంపూర్ లో అక్రమంగా అనాధికారికంగా రాజ్యమేలుతున్న విలేజ్ అభివృద్ధి కమిటీ(విడిసి)లను తక్షణమే రద్దు చేయాలని ఆయన అన్నారు.కల్లుగీత కార్మికులు స్వచ్ఛందంగా కల్లు గీత వృత్తి చేసుకునే విధంగా అధికారులు అవకాశం కల్పించాలని అన్నారు.ములుగు జిల్లాలో తాడ్వాయి కన్నాయిగూడెం, ములుగు వెంకటాపూర్ మండలాల బాధ్యులను పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడం సరికాదన్నారు.

## డిఎన్ఆర్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం : పొదెం మేనక



**మంగపేట సెప్టెంబర్ 19(జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు డిఎన్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు దొడ్డ ప్రతాపరెడ్డి సేవలు మరువలేనిది అని మండల విద్యాశాఖ అధికారి పొదెం మేనక అన్నారు. శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి పొదెం మేనక అధ్యక్షతన మండలంలోని జడ్పిహెచ్ఎస్ మంగపేట, కమలాపురం, మల్లూరు, తిమ్మంపేట, నర్సింహసాగర్, రాజుపేట ఉన్నత పాఠశాలల్లో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ప్రాథమిక గణితం లో అమూర్త భవనాలను సులభంగా అర్థమయ్యే రీతిలో విద్యార్థులలో కనీస సామర్థ్యాల సాధనకు దోహదం చేసే విధంగా తయారు చేసిన వర్క్ బుక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గూర్చిన విలువైన సమాచారమును పుస్తక రూపంలో విద్యార్థులకు అందించడం జరిగింది. అనంతరం ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువులో ముందుండి ఉన్నత పౌరులుగా ఎదగాలని విద్యతోనే సమాజాన్ని మార్చగలం అని పేదరికాన్ని తొలగించేది విద్య మాత్రమే అని చదువులో ముందుండే విద్యార్థులందరికీ తమ ట్రస్ట్ తరపున సహాయ సహకారాలు అందిస్తామని వారన్నారు. కార్యక్రమంలో మండల పరిధిలోని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భిక్షం గౌడ్ ,శ్రీలక్ష్మి ,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ, వెంకన్న, ఉపాధ్యాయులు సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి, క్రాంతి, వెంకటేశ్వర్లు, కాసర్ల రమేష్, నాగేందర్, సతీష్, మాధురీ దేవి, అనంతరావు, అనసూయ, సునీత, రమేష్, రాజు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహ రహిత గ్రామం మన లక్ష్యం



**భూపాలపల్లి, సెప్టెంబర్ 19 (జనం సాక్షి):** బాల్యవివాహాలను అరికట్టి బాల్య వివాహాల రహిత గ్రామంగా తీర్చిదిద్దుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిదని బలమైన భారత నిర్మాణమే లక్ష్యంగా అడుగులేయాలంటూ ప్రతి గ్రామంలో ప్రతి వారిలో బాల్యవివాహాల పైన అవగాహన రావాలంటూ జ్ఞానవంతులను చేయాలంటూ అందుకోసం జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సహాయ ఎన్జీవో డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ తిరుపతి శాస్త్రాల వారి ఆధ్వర్యంలో బాంబుల గడ్డ, వేషాలపల్లి గ్రామంలోని ప్రజలతో బాల్యవివాహాల పైన ముఖాముఖి కార్యక్రమాలను నిర్వహించింది ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళా సంఘాల కార్యదర్శి ఈర్ల స్వప్న, కిన్నెర పల్లవి, సామల శ్రీలత,తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ పీహెచ్‌సీలో డీఎంహెచ్‌వో పరిశీలన



**ములుగు/వెంకటాపూర్, సెప్టెంబర్19(జనం సాక్షి):** ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెంకటాపూర్ లో జరుగుతున్న స్వస్తినారి స్వశక్తి పరివార అభియాన్ మహిళా ఆరోగ్య కార్యక్రమాన్ని సందర్శించినారు. శుక్రవారం రోజున వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గైనకాలజిస్టతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కి వచ్చిన మహిళా రిజిస్ట్రేషన్ రిజిస్టర్ ను పరిశీలించి,ఇన్ పేషెంట్ వార్డులో చికిత్స పొందుతున్న మహిళ ఆరోగ్య సమస్యను అడిగి తెలుసుకున్నారు. మంగళవారం రోజున 23 తేదీన ఆరోగ్య మహిళా కార్యక్రమంలోని భాగంగా మల్టీ హెల్త్ మెగా క్యాంపును నిర్వహిస్తున్నామని,వెంకటాపూర్ మండలంలోని మహిళలందరూ వచ్చి వారి ఆరోగ్య సమస్యలకు పరీక్షలు చేయించుకోవాలని వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ రషిత డాక్టర్ స్పందన, ఆర్బిఎస్కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్,డెమో సంపత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాస్, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ నవీన్ సూపర్వైజర్ పుష్పకుమారి ఆరోగ్య కార్యకర్తలు ఫార్మసిస్ట్ స్టాఫ్ నర్స్ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

- స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి రమేష్



**తొర్రూరు, సెప్టెంబర్ 19 ( జనం సాక్షి) :** తొర్రూరు మండల కేంద్రంలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మహిళా సాధికారిక స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సంస్థ కార్యదర్శి రమేష్ అన్నారు. ప్రధానమంత్రి చొరవతో డిజిటల్ నారి కేంద్ర బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రంలో గ్రామాలలో ఈ మిని బ్యాంకు ద్వారా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను సంస్థ ఆధ్వర్యంలో కల్పిస్తామని అన్నారు. ఈ సేవలు గ్రామీణ ప్రాంతాలలో 25 సేవలలో భాగంగా ఏటీఎం అకౌంట్లు పాన్ కార్డులు ఆధార్ కార్డులు ఇలాంటి అనేక సేవలు ఈ బ్యాంకింగ్ ద్వారా అందజేస్తామని అన్నారు. అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ శ్రీదేవి. భాస్కర చారి. నాగరాజు. కార్తీక్. మహేష్ .సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**మరిపెడ సెప్టెంబర్ 19(జనం సాక్షి) :** శుక్రవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, మరిపెడ మండల కేంద్రం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థ లో యూరియా పంపిణీ (సరఫరా) కార్యక్రమం, తెలంగాణ మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సొసైటీ ద్వారా రైతులకు వేగంగా, పారదర్శకంగా రైతులకు యూరియాను అందించాలని సూచించారు. రానున్న రోజుల్లో వచ్చే యూరియా వివరాలను రైతులకు ముందస్తు సమాచారం ఇచ్చి సమన్వయ పరచాలని తెలిపారు. అనంతరం తెలంగాణ మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ని సందర్శించారు స్టడీ అవర్ లో ఉన్న పిల్లలతో స్వయంగా మాట్లాడి వారి విద్యాసామర్థ్యాలను పరిశీలించారు. నూతన విద్యా విధానం ద్వారా పిల్లలకు విద్యా బోధనలు అందించాలని, పిల్లలు ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల హాజరు శాతం పక్కాగా ఉండే విధంగా చూడాలని, డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం అందించాలని, షెడ్యూలు ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించి ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ మెయింటైన్ చేయాలని, విద్య, క్రీడలు, సాంస్కృతిక, మానసిక వికాస తరగతులు, తదితర అంశాల్లో పిల్లలకు ప్రావీణ్యం కల్పించాలని సూచించారు.